# ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటాం

**సిద్దిపేట సిపి విజయ్‌కుమార్**

**సిద్ధిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:**

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలను ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ ఎస్.ఎం.విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి నిబంధనలకు విరుద్ధంగా విజయోత్సవ ప్రక్రియలో పటాకులు కాల్చడం విజయం సాధించిన తర్వాత అనుమతిలేని ర్యాలీలు నిర్వహించడం, విధుల్లోఉన్న ప్రభుత్వ అధికారుల పనికి ఆటంకం కలిగిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. మొదటి దశ ఎన్నికలలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘనలకు పాల్పడిన 20 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రెండో దశ ఎన్నికలలో ఎన్నికల నియమావళిని ఉల్లంఘనపై 13 కేసులు నమోదు చేసినట్లు వివరించారు. జిల్లాలో మూడోదశ ఎన్నికలు జరుగుతున్న మండలాలలో 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉన్నందున్న ఒకేచోట ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమికూడారదన్నారు. విజయం సాధించిన తర్వాత ఎలాంటి ర్యాలీలు లేదా ఊరేగింపులకు అనుమతి లేదన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# శతాధిక వృద్ధురాలు మృతి

**నర్సాపూర్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం శతాధిక వృద్ధురాలు మృతి చెందింది. రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్యాట నర్సమ్మ సుమారు 110 సంవత్సరాల వయసుగల ప్యాట నర్సమ్మ గుండెపోటుతో మృతి చెంది నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇన్ని రోజులుగా ఎంతో ఆరోగ్యంగా ఉన్న నర్సమ్మ అకస్మాత్తుగా కుండపోటు రావడంతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ప్యాట నర్సింలు గౌడ్,ప్యాట రామా గౌడ్, అంజమ్మ లతోపాటు కుటుంబ సభ్యులందరూ శోక సంద్రంలో మునిగిపోయారు. గ్రామానికి చెందిన పలువురు సైతం 100 సంవత్సరాలకు పైన బతికిన ప్యాట నర్సమ్మకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ మేరకు గ్రామ పెద్దల సమక్షంలో కుటుంబ సభ్యుల శోకతప్త హృదయాలతో అంతిమ సంస్కారాలు జరిగాయి. ఈ సమయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి జి అశోక్ గౌడ్, మాజీ గ్రామ సర్పంచ్ భనత్‌గౌడ్‌ప్యాట రామాగౌడ్ గ్రామస్తులు తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు



ఎన్నికల సిబ్బందికి సూచనలు చేస్తున్న సబ్ కలెక్టర్

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి : సబ్ కలెక్టర్

**కంగ్టి, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మండలంలోని 33 గ్రామ పంచాయతీలకుగాను 2 పంచాయతీలు ఏకగ్రీవంకాగా 31 పంచాయితీలకు ఈ నెల 17న జరగనున్న 3 విడత ఎన్నికలను పురస్కరించుకుని ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ ఉమాహారతి సూచించారు. మంగళవారం కంగ్టిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల సామాగ్రి పంపిణి కేంద్రాన్ని పరిశీలించి ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందించి పలు సూచనలు చేశారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ఓటర్లకు ఓటు వేసేందుకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల సిబ్బందికి సబ్ కలెక్టర్ సూచనలు

**సిర్గాపూర్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణి కేంద్రాన్ని మంగళవారం సబ్ కలెక్టర్ ఉమా హారతి పరిశీలించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## ప్రశాంత ఎన్నికలకు అందరూ సహకరించాలి

**జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**



మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసరావు

**శివ్వంపేట, డిసెంబరు 16 ప్రభాతవార్త :** మూడవ విడుత స్థానిక ఎన్నికలలో భాగంగా బుధవారం నిర్వహించే ఎన్నికలకు శివ్వంపేట మండలంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. మండలంలోని 37 గ్రామ పంచాయతీలకు మూడు గ్రామాలు ఏకగ్రీవం కాగా మరో 34 పంచాయతీలకు నేడు ఎన్నికలు జరుగనున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ ఎన్నికల బందోబస్తు సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించినట్టు తెలిపారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా మండల వ్యాప్తంగా 750 మంది పోలీసు బలగాలతో భద్రత కట్టుదిట్టం చేశామని, ప్రజలు, రాజకీయ నాయకులు ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని కోరారు. ఎన్నికల నియమాలను ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్, సీఐ రంగకృష్ణ, ఎస్బీ ఇన్స్‌పెక్టర్ సందీప్‌రెడ్డి, ఆర్ఐ శైలెందర్, ఎస్ఐ మధుకర్‌రెడ్డి స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఉన్నారు.

## సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : డిసిపి



రామచంద్రాపురంలో సిసి కెమెరాలను ప్రారంభిస్తున్న డిసిపి రితిరాజ్

**రామచంద్రాపురం, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రామచంద్రాపురం పోలీసు ఠాణా పరిధిలో తారానగర్ మార్కెట్ నుంచి పటాన్‌చెరు ఇక్రిశాట్ వరకు ఏర్పాటుచేసిన 32 సిసి కెమెరాలను మంగళవారం మాదాపూర్ డిసిపి రితిరాజ్ మియాపూర్ ఏసిపి శ్రీనివాస్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిపి రితిరాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా బావించి స్వచ్ఛందంగా సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. సీసీ కెమెరాలతో కేసులు అదుపులో ఉండటం తథ్యమన్నారు. కేసు చేధనలో సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మియాపూర్, చందానగర్, కొల్లూర్ తదితర ప్రాంతాల్లో మరిన్ని సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రామచంద్రాపురం సిఐ జగన్నాథ్, మియాపూర్, కొల్లూరు, చందానగరర్ సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

### ఎన్నికలకు భారీ బందోబస్తు..

**చిలిపిచెడ్, డిసెంబరు 16 ప్రభాతవార్త :** మండలంలోని గ్రామ పంచాయతీల ఎన్నికలు శాంతియుతంగా, సజావుగా నిర్వహించేందుకు మెదక్ జిల్లా పోలీస్ ఉన్నతాదికారి డి.వి. శ్రీనివాస్ ఆదేశానుసారం పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా 1 డిఎస్పీ రవీందర్‌రెడ్డి, సీఐడి, సీఐ రాజశేఖర్, సీఐ టాస్క్‌ఫోర్స్, 3 ఎస్ఐలుసహా మొత్తం 73 మంది పోలీస్ సిబ్బందిని విధుల్లో నియమించారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో కఠిన భద్రత చర్యలు చేపట్టడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. నాలుగు రూట్స్‌కి ఇంచార్జ్‌లను నియమించి ఆయుధ ఎస్కార్ట్ కల్పించడం జరిగింది, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, చిలపచెడ్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు 2వ సాధారణ ఎన్నికల 3వ దశ పోలింగ్ 17న జరగనుంది. 18న ఉదయం 10 గంటల వరకు లేదా ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అమల్లో ఉంటాయి. ఈ సమయంలో నాలుగు మందికి పైగా గుంపులుగా చేరడం, కర్రలు, రాళ్లు, ఇటుకలు, గొలుసులు వంటి ఆయుధాలు లేదా ప్రమాదకర వస్తువులు తీసుకెళ్లడం నిషేధం. ప్రజలు సహకరించాలి. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న ట్రబుల్ మాంగర్స్‌పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడింది. పోలింగ్ రోజు ముందు మరియు పోలింగ్ సమయంలో పోలీస్ సిబ్బందికి సమగ్ర బ్రీఫింగ్ నిర్వహించి, విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలంటూ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వబడ్డాయి. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చిలపచెడ్ పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది. ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించడంలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరింది.

# భూసేకరణ పనులను వేగవంతం చేయాలి

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 16, :**

జిల్లాలో అమలవుతున్న ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫాక్చరింగ్ జోన్ (నిమ్జ్)తోపాటు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(టీజీఐఐసి) ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిమ్జ్, రెవెన్యూ, టీజీఐఐసీ అధికారులతో భూసేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియలను త్వరగా పూర్తిచేసి, రైతులకు చెల్లించాల్సిన పరిహారం సకాలంలో అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిమ్జ్ ఫేజ్-1 పరిధిలో మిగిలి ఉన్న భూముల స్వాధీనాన్ని వేగవంతంచేసి, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎన్ఐసిడిసి)కు వెంటనే అప్పగించాలని సూచించారు. ఫేజ్-1లో బర్దిపూర్, యెల్గోయి గ్రామాల్లో కొంత భూమి ఇంకా స్వాధీనం కావాల్సి ఉందని, అలాగే ఫేజ్-2 పరిధిలోకి వచ్చే హద్నూర్ గ్రామంలోని కొంత భాగాన్ని ఎన్ఐసిడిసి అవసరాల కోసం భూసేకరణ పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్ఐసిడిసికు అవసరమైన భూమిలో సుమారు 93 శాతం భూమిని స్వాధీనం చేసుకుని టీజీఐఐసీకి అప్పగించినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన భూముల స్వాధీనాన్ని త్వరగా పూర్తిచేసి, ప్రాజెక్టు పురోగతికి ఎలాంటి ఆటంకాలులేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. భూసేకరణను వేగంగా పూర్తి చేయడమే కాకుండా రైతులకు తక్షణమే ప్రయోజనం అందేలా చూడాలని స్పష్టం చేశారు.

సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, నిమ్జ్ ప్రత్యేక అధికారి విశాలాక్షి, సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్, నిమ్జ్ డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రవీణ్య



పోలింగ్ సామాగ్రితో కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న అధికారులు

## గ్రామ పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం

**మూడు మండలాల్లో 71 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు**

**హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఎన్నికల అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేశారు. ఎన్నికల సామాగ్రి సరిచూసుకున్న సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వాహనాలలో తరలివెళ్లారు. మూడు మండలాలకు కలిపి మొత్తం 82 గ్రామపంచాయతీలు ఉండగా 11 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన 71 గ్రామపంచాయతీలకు రేపు ఎన్నికలు జరగనున్నాయి. రేపు ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరగనుంది. మధ్యాహ్నం రెండు గంటల నుండి బ్యాలెట్ బాక్స్‌లోని ఓట్లను లెక్కించి గెలుపొందిన అభ్యర్థులను ప్రకటిస్తారు. ఈ నేపథ్యంలో బుధవారం జరిగే పంచాయతీ ఎన్నికలకు మంగళవారం హుస్నాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ, ఎంపిడివో రమేష్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ,తహసీల్దార్ లక్ష్మారెడ్డిల సమక్షంలో స్టేజ్ 1-2 రిటర్నింగ్ అధికారులకు, 126 మంది ప్రొసీడింగ్ అధికారులతో పాటు 368 ఇరత పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సంబంధించిన పోలింగ్ సామాగ్రినిఅందజేసి వారిని 10 బస్సులలో 16 గ్రామ పంచాయతీలకు రూట్ ఆఫీసర్ల ద్వార సరఫరా చేశారు.

### ఎన్నికల సామాగ్రి పంపిణీ

**నర్సాపూర్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మండలంలో నేడు అనగా బుధవారం మూడవ విడత స్థానిక సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో అధికారులు మంగళవారం నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళశాలలో ఎన్నికలకు సంబందించిన సమాగ్రిని పంపిణీ చేవారు. అంతేగాక మండల పరిధిలోని 6 రూట్లలో వేసిన బస్సులను ఎన్నికల సిబ్బందికి కేటాయించి రూటు బస్‌లను ఎంపిడివో మదులత ప్రారంబించారు. మండల పరిధిలోని గ్రామాలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిరాజ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఎన్నికల సామాగ్రిని సిబ్బందికి పంపిణీ చేయగా వారు సామాగ్రిని తీసుకొని పోలింగ్ కేంద్రాలకు తరిలి వెళ్ళారు. నర్సాపూర్ మండల పరిధిలోని 35 గ్రామపంచాయతీలుగాను 2 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగతా 33 గ్రామపంచాయతీలకు బుధవారం ఎన్నికలు జరగనున్నాయి.



ఎన్నికల సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తీసుకెళుతున్న పోలింగ్ సిబ్బంది



నిరసన తెలుపుతున్న పోలింగ్ సిబ్బంది

## భోజనం ఏర్పాట్లలో అధికారుల నిర్లక్ష్యం

**పోలింగ్ సిబ్బంది నిరసన..అధికారుల నిలదీత**

**పట్టించుకోని అధికారులు**

**నారాయణఖేడ్, డిసెంబరు 16 ప్రభాతవార్త :**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని మూడో విడత స్థానిక సంస్థల ఎన్నికలు ఎన్నికలు ఖేడ్ 7 మండలాల్లోని 196 గ్రామపంచాయతీలకు బుధవారం ఎన్నికలు నిర్వహించడం తో మంగళవారం నారాయణఖేడ్ డిగ్రీ కాలేజీలో మధ్యాహ్న భోజనం విషయం లో అధికారుల నిరక్ష్యంతో సిబ్బందికి భోజన ఏర్పాట్లు సరిగా లేకపోవడంతో సగం మందికిపైగా భోజనం చేయక వెనుదిరిగారు. మధ్యాహ్నం రెండు గంటలకు సగం మంది పైన భోజనం లేకపోవడంతో పోలింగ్ సిబ్బంది ప్లేట్లు తీసుకొని నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల సిబ్బంది నిరక్ష్యంతోనే మధ్యాహ్న భోజనానికి ఇబ్బందులు జరిగాయని పోలింగ్ సిబ్బంది తెలిపారు. పోలింగ్ సిబ్బంది జిల్లాలోని ఆయా ప్రాంతాల నుండి పిల్లాపాపలతో ఎలక్షన్ డ్యూటీ కి వచ్చారు. ఓ ప్రక్క ఎలక్షన్ డ్యూటీకి రాకపోతే నేమో షోకాజ్ నోటీసులు,మేమే జారీ చేస్తారని అని అధికారు తెలిపారు. రాకపోతే ఒక పరిస్థితి డ్యూటీ కి వస్తేనేమో సరిగ్గా అన్నం పెట్టడం లేదని ఎవరికి అడగాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చెందారు. ఇంత నిరక్ష్యం చేయడం సరికాదన్నారు. ఎన్నికల సిబ్బంది అధికారుల నిరక్ష్యంతో నే మధ్యాహ్న భోజనానికి ఇబ్బందులు జరిగాయని తెలిపారు.

## 18న జిల్లా సీనియర్స్ క్రికెట్ జట్టు ఎంపిక

**జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మల్లికార్జున్**

**సిద్ధిపేట రూరల్, డిసెంబరు 16, ప్రభాతవార్త :**

హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్, ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ టి-20 టోర్నమెంట్‌కు ఈనెల 18న ఉదయం 10 గంటలకు సిద్దిపేట జిల్లా సీనియర్స్ క్రికెట్ జట్టు ఎంపిక జరుగుతుందని జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి కలకుంట్ల మల్లికార్జున్ మంగళవారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని క్రికెట్ స్టేడియంలో జట్టు ఎంపిక జరుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జట్టు ఎంపికకు యూనిఫాం, క్రికెట్ కిట్స్, ఇతర క్రీడా సామాగ్రితో క్రికెట్ స్టేడియంలో హాజరు కావాలన్నారు.

## వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే దారి మూసివేత

**చిన్నకోడూరు, డిసెంబరు 16, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామంలో రైతులు వెళ్లే దారిని మంగళవారం ఉదయం కొంత మంది గ్రామానికి చెందిన రైతులు అడ్డుకున్నారు. సర్పంచ్, వార్డు సభ్యులుగా ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులు కుట్రలు పన్ని సంఘటనకు పాల్పడిన గ్రామస్తుల ద్వారా తెలిసింది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వ్యవసాయ బావుల వద్దకు రైతులు వెళ్లేలా దారిని ఎప్పటిలాగా కొనసాగించాలే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మూడవ విడత పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 16, ప్రభాతవార్త:**

జిల్లాలో మూడవ విడత గ్రామ పంచా యతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. మూడవవిడతలో జిల్లాలోని కల్హేర్, కంగ్టి, మనూర్, నాగల్‌గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, న్యాల్కల్, సిర్గాపూర్ మండలాల్లో ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. ఈ మండలాల్లోని 234 సర్పంచ్ స్థానాలకు గాను 27 స్థానాలు ఏకగ్రీవం కాగా, మిగిలిన 207 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. అలాగే 1960 వార్డుమెంబర్ స్థానాలకుగాను 422 వార్డులు ఏకగ్రీవంకాగా, ఒక వార్డులో సింగిల్ నామినేషన్ అభ్యర్థి ఉపసంహరణ చేసుకున్న కారణంగా 1537 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ నిర్వహించను న్నట్లు కలెక్టర్ తెలిపారు. మూడవ విడత ఎన్నికలు జరగనున్న 8 మండలాల్లో మొత్తం 2,25,483 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 1,13,019 మంది పురుషులు, 1,12,456 మంది మహిళలు, 8 మంది ఇతరులు ఉన్నారని ఆమె వివరించారు. పోలింగ్ నిర్వహణకు 1769 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకు 2477 మంది పోలింగ్ అధికారులు, 2762 మంది, ఓపిఓలు, 8 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు, 351 పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని, పారదర్శక ఎన్నికలకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

### ఎన్నికల సిబ్బందికి అదనపు కలెక్టర్ సూచనలు

**నారాయణఖేడ్, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి సర్వం సన్నదం చేసినట్లు ఎన్నికల అధికారి జగదీష్ తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిబ్బందిని ఆయా రూట్లలో పంపడం జరిగిందన్నారు. మూడవ విడతలో జిల్లాలోని కల్హేర్, కంగ్టి, మనూర్, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, సిర్గాపూర్ మండలా ల్లో ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. డిస్ట్రిబ్యూ షన్ కేంద్రాల కల్హేర్ మండలం - కల్హేర్ జడ్‌పీహెచ్ ఎస్ కంగ్టి మండలం - తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కళాశాల, మనూర్ మండలం, జడ్‌పీహెచ్ హైస్కూల్, నాగల్‌గిద్ద మండలం, జిల్లా పరిషత్ హై స్కూల్, నారాయణ ఖేడ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నిజాంపేట్ మండలం నిజాంపేట్ జడ్‌పీహెచ్ఎస్ సిర్గాపూర్ మండలం ఎంపీడీవో కార్యాలయం కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. భారీ పోలీస్ బందోవస్తు మధ్య ఎన్నికల సామగ్రిని తీసుకొని బస్సుల్లో గ్రామాలకు తరలి వెళ్లారు. ఇదిలా ఉండగా డిస్ట్రిబ్యూట్ సెంటర్ వద్ద అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పరిశీలించి ఎన్నికల సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని, పారదర్శక ఎన్నికలకు సహకరించాలని ఆయన కోరారు.



ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ఎన్నికైన క్రీడాకారులు

**జూనియర్ జాతీయ వాలీబాల్ పోటీలకు**

## ఉమ్మడి మెదక్ జిల్లా క్రీడాకారుల ఎంపిక

**గుమ్మడిదల, డిసెంబరు 16 ప్రభాతవార్త :** రాజస్థాన్ రాష్ట్రంలో డిసెంబర్ 16 నుంచి 21 వరకు నిర్వహించనున్న జూనియర్ జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ఇద్దరు ప్రతిభావంతమైన క్రీడాకారులు ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. బాలుర విభాగంలో పి.చరణ్‌నాయక్, బాలికల విభాగంలో కావ్య జాతీయ స్థాయి పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ ఎంపికలు రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు కనబరిచిన అద్భుత ప్రదర్శన, క్రమశిక్షణతో కూడిన శిక్షణ ఫలితంగా సాధ్యమయ్యాయని ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు తెలిపారు. క్రీడల పట్ల నిబద్ధత, పట్టుదల ఉంటే గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా జాతీయ స్థాయికి ఎదగవచ్చని ఈ ఎంపికలు నిరూపిస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాభిమానులు, క్రీడా ఉపాధ్యాయులు ఎంపికైన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయిలో సత్తా చాటుతూ మంచి ఫలితాలు సాధించి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని యువ క్రీడాకారులు వాలీబాల్ వైపు ఆకర్షితులై ఉన్నత స్థాయికి చేరాలని కోరారు.

**కావేరి విశ్వవిద్యాలయానికి**

## తెలంగాణ బెస్ట్ యూనివర్సిటీ అవార్డ్

**వర్గల్, డిసెంబరు 16(ప్రభాతవార్త):** తెలంగాణ వెటరన్స్ ఇండియా, న్యూఢిల్లీ, ఏఐసిటిఈ, ఎన్‌బిఏ, ఏఐయు, ఈపిఎస్ఐ సంయుక్త ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డ్స్-2025లో తెలంగాణ బెస్ట్ యూనివర్సిటీ అవార్డును కావేరి యూనివర్సిటీకి రావడం పట్ల యూనివర్సిటీ ఛాన్సలర్ జివి.భాస్కర రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ బెస్ట్ యూనివర్సిటీ అవార్డును న్యాక్, ఎన్‌బిఏ, ఎన్ఈటిఎఫ్ చైర్మన్ డాక్టర్ అనిల్ సహస్రబుద్ధే, సెంట్రల్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ (డిఫెన్స్) సంజయ్‌సేథ్‌జీ, ఏఐసిటిఈ చైర్మన్ టిజి.సీతారాం, ఏఐయు ప్రెసిడెంట్ వినయ్‌కుమార్ పాతక్‌తో పాటు ఇతర ప్రముఖుల చేతులమీదుగా కావేరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వి.ప్రవీణ్‌రావు అందుకున్నట్లు తెలిపారు. కావేరి విశ్వవిద్యాలయం నిరంతరం జాతీయ ఐక్యత, దేశభక్తి విలువలను ప్రోత్సహించడం, విలువల ఆధారిత, రూపాంతరకర విద్యను అందించడం, యువతను నాయకత్వం, సమాజ భాగస్వామ్యం ద్వారా అధికారీకరించడం, సాంప్రదాయ అకాడమిక్స్ ఆధునిక సంస్థలను నిర్మించడం కొనసాగిస్తుందని అన్నారు. అవార్డు లభించడం మాకు బాధ్యతను పెంచిందని, విద్యార్థులను దేశ నిర్మాతలుగా తీర్చిదిద్దే మా మిషన్‌ను కొనసాగించేందుకు ప్రేరణనిస్తుందని ఈ సందర్భంగా ఛాన్సలర్ జివి.భాస్కరరావు పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా కావేరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ బి.శ్రీనివాసులు, డైరెక్టర్ హర్ష పొలసాని, డీన్‌లు డాక్టర్ కొండా శ్రీనివాస్, డాక్టర్ ప్రతాప్‌కుమార్‌రెడ్డి, హెచ్‌వోడిలు, అధ్యాపకులు, విద్యార్థులు, నీన్ టీచింగ్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.




అవార్డు అందుకుంటున్న వైస్ ఛాన్సలర్ ప్రవీణ్‌రావు

**మద్యం తాగి వాహనాలు నడిపిన**

## 9 మందికి రూ.90 వేల జరిమానా

**గజ్వేల్, డిసెంబరు 16 (ప్రభాతవార్త):** మద్యం తాగి వాహనాలు నడిపిన 9 మందికి రూ.90వేల జరిమానా విధించడం జరిగిందని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి తెలిపారు. గజ్వేల్ పట్టణంలోని పలు ప్రాంతాలలో గత కొన్ని రోజుల క్రితం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 9 మందిని మంగళవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిగౌడ్ ముందు హాజరుపరచగా విచారణ జరిపి జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రమాదాలకు గురై కుటుంబాలను రోడ్డుపాలు చేయవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

**చౌటకూరు, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శివంపేటలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్‌ను మంగళవారం సీజ్ చేశారు. గ్రామానికి చెందిన కొందరు గత కొంత కాలంగా ప్రకృతి వనరులను కొల్లగొడుతూ అక్రమంగా ధనార్జన చేసుకుంటూ వస్తున్నారు. రెవిన్యూ అధికారులకు సమాచారం అందడంతో తహసీల్దార్ నామాల కిష్టయ్య గ్రామ పాలన అధికారరి ఈశ్వర్‌ను పంపించి ట్రాక్టర్‌ను పట్టుకుని తహసీల్దార్ కార్యాలయానికి తరలించి సీజ్ చేశారు.



అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసులు

## హైకోర్టు తీర్పు మరింతగా ఊరటనిచ్చింది




సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

**సైఫాబాద్, డిసెంబరు 16 ప్రభాతవార్త:** ధన్వంతరి ఫౌండేషన్, దీని అనుబంధ సంస్థల బాధితులకు మంగళవారం హైకోర్టు ఇచ్చిన తీర్పు మరింతగా ఊరటని కలిగించింది. గతంలో క్రిమినల్ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థిస్తూ స్టే ఆర్డర్ ఇవ్వడం సాధ్యం కాదని, ధన్వంతరి ఆస్తులను జప్తు చేయడం సరియైనదేనని హైకోర్టు తీర్పు ఇచ్చిందని ధన్వంతరి ఫౌండేషన్ ఇన్వెస్టర్స్ అసోసియేషన్ తెలిపింది. ఈ మేరకు మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు అన్నమరాజు నాగరాజు మాట్లాడుతూ హైకోర్టు ధన్వంతరి ఫౌండేషన్ వాదనలను తోసిపుచ్చి ఒక జుడిషియల్ కమిటీని నియమించి, బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం చేయాలని సూచించిందని చెప్పారు. మొదటి నుంచి అసోసియేషన్ క్రిమినల్ కోర్టులో నగర నేర పరిశోధన (సిసిఎస్) తోడ్పటుతో వారి ఆలోచనలను ఏకీభవిస్తూ కోర్టులలో దావా వేయడం జరిగిందన్నారు. బాధితులకు న్యాయం చేయాలనే దృఢనిశ్చయంతో డిసిపి శ్వేత, ఎసిపి ఆదినారాయణ పర్యవేక్షణలో కార్యదక్షతతో కేసు పురోగతి సాధిస్తున్నదని చెప్పారు. ధన్వంతరి ఫౌండేషన్ యాజమాన్యం రెండు వేల మంది బాదితుల నుంచి 220 కోట్లు మోసం చేసి దోపిడి చేసిందని ఆయన ఆరోపించారు. కోర్టు తీర్పును గౌరవించి బాధితులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో అసోసియేషన్ కార్యదర్శి నరసింహ రావు, ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ప్రసాదరావు, హనుమప్రసాద్, రామాచారి పాల్గొన్నారు.

## డాక్టర్ తెన్నేటి సుధాదేవి సంస్మరణ సభ



డాక్టర్ తెన్నేటి సుధాదేవి సంస్మరణ సభ నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త :** శారదా మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి డాక్టర్ తెన్నేటి సుధాదేవి సంస్మరణ సభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రముఖ గాయని గాయాలు బాల కామేశ్వర రావు, శారదా, కళ్లేపల్లి మోహన్, సాయి పావని, సుజా రమణ తదితరులు పాల్గొన్ని స్వరానివాళి అర్పించారు. తెలుగు అకాడమీ పూర్వ డైరెక్టర్ గా, వంశీ సంస్థల అధ్యక్షురాలిగా సమర్థవంతంగా నిర్వహించిన ఘనత సుధాదేవికే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు కూడా పాల్గొన్నారు.

### బండ్లగూడలో 6 డివిజన్లు ఏర్పాటు చేయాలని డిసికి వినతి




డిసికి వినతిపత్రం ఇస్తున్న బిజెపి నాయకులు.

**నార్సింగి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** బండ్లగూడ సర్కిల్ పరిధిలో ఉన్న జనాభా దామాషా ప్రకారం 6.డివిజన్లను ఏర్పాటు చేయాలని కోరుతూ డిసి శరత్‌చంద్రకు బిజెపి అధ్యక్షులు మహేష్ యాదవ్ తదితరులు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ బండ్లగూడ సర్కిల్‌లో గత లోక్సభ ఎన్నికల సమయంలోనే లక్షా 10.వేల మంది ఓటర్లు ఉన్నారని, ఈ లెక్కన 6.డివిజన్లను ఏర్పాటు చేయాల్సింది పోయి కేవలం 3.డివిజన్లను ఏర్పాటు చేయడం అన్యాయమన్నారు. డివిజన్ల విభజన సమయంలో అధికారులు ఆల్‌పార్టీస్ సమావేశంను ఏర్పాటు చేయలేదని, స్థానిక ప్రజల అభిప్రాయాలు తెలుసుకోలేదన్నారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన డివిజన్ల సరిహద్దులు సరిగ్గా లేవని, దీన్ని సరి చేయాలని వినతిపత్రంలో కోరామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు మమాలింగంగౌడ్, మల్లారెడ్డి, శేఖర్ ముదిరాజ్, నరేష్ యాదవ్, పవన్‌సాయి, వెంకటేష్, భువనేశ్వరి, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

### కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రద్ధ చూపాలి

**: మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్**



హెచ్‌ఎంటి కంపెనీలో యూనియన్ అధ్యక్షులు కూన శ్రీశైలంగౌడ్‌ను స్వాగతిస్తున్న కార్మికులు

**కుత్బుల్లాపూర్, డిసెంబరు 16 ప్రభాతవార్త**

హిందుస్థాన్ మిషన్‌టూల్స్(హెచ్‌ఎంటి) కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం ప్రత్యేకశ్రద్ధచపి వేతన ఒప్పందాన్ని వెంటనే అమలుచేయాలనికుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, హెచ్‌ఎంటి యూనియన్ అధ్యక్షులు కూన శ్రీశైలం గౌడ్ డిమాండ్‌చేశారు. మంగళవారం హైదరాబాద్ హెచ్‌ఎంటి జిటిఎం షహీన్‌ను కలిసి కార్మికుల సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన కార్యాచరణపై చర్చించారు. గతవారం లోక్‌సభ సభ్యులు మల్లురవి, మల్కాజ్‌గిరి లోక్‌సభ సభ్యులు ఈటెల రాజేందర్‌లతో కేంద్రమంత్రి కుమారస్వామితో కలిసి దేశవ్యాప్తంగా ఉన్న హెచ్‌ఎంటి కార్మికుల రివైవల్, రిటైర్డ్ కార్మికులు, అన్‌రోల్ ఉద్యోగుల బకాయిల చెల్లింపులపై చర్చించినట్లు తెలిపారు. హెచ్‌ఎంటి కార్మికులకు ఇళ్లస్థలాల కేటాయింపుపై కూడా వెంటనే చొరవ చూపేందుకు త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీశైలం, చీఫ్ వైస్ ప్రసిడెంట్ కేశవ్‌కుమార్, శ్రీనివాస్ నాయక్, డిప్యుటీ జెనరల్ సెక్రెటరీ లక్ష్మణ్‌జి, జాయింట్ సెక్రెటరీ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కూన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ హెచ్‌ఎంటి కార్మికుల సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కూలంకశంగా చర్చించి కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. యావత్ కార్మిక వర్గానికి గుండెకాయగా రూపుదిద్దుకున్న హిందుస్థాన్ మిషన్‌టూల్స్ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకచొరవ చూపాలని విజ్ఞప్తిచేశారు.



గ్లోబల్ సమ్మిట్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహాన్ని కిందపడేసిన నిర్వాహకులు...పట్టించుకోని అధికారులు

## వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

**జూబ్లీహిల్స్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** శ్రీనగర్‌కాలనీలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం ధనుర్మాస మహోత్సవాలను ప్రారంభించారు. ఈ నెల 16 నుంచి జనవరి 14 వరకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 5.30 గంటలకు ఆరాధన, అర్చన కార్యక్రమం, 6 గంటలకు తిరుప్పావై సేవాకాలం నివేదన పాశుర విన్నపం, 8.30 గంటలకు నిత్య అర్చన, 11 గంటలకు ఆలయ ద్వార బంధనం, 12 గంటలకు ఆలయ ద్వార బంధనం(శనివారం, పర్వదినాల్లో) నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా 26న ఉదయం 5.30 గంటలకు సామూహిక లక్ష్మీ సహస్రనామ కుంకుమార్చన, జనవరి 1న ఉదయం 5.30 గంటలకు సామూహిక శ్రీ వెంకటేశ్వర సహస్రనామ పుష్పార్చన, 11న ఉదయం 6.30 గంటలకు కూడారై ఉత్సవం, 14న గోదాదేవి అమ్మవారి కళ్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మన్ సిపిరి అర్జున్‌యాదవ్, ఈఓ యం. శ్రీనివాసవర్మ తెలిపారు. దీనికితోడు స్వాతి నక్షత్రం రోజున ఛండీహోమం, శ్రావణ నక్షత్రం రోజున వెంకటేశ్వరస్వామి కళ్యాణం, మాస శివరాత్రి రోజు భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి



ఉత్సవాలలో భాగంగా ఆలయంలో నిర్వహిస్తున్న పల్లకిసేవ

కళ్యాణం, ప్రతి నెల పౌర్ణమి రోజున సామూహిక శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ నెల 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయం 2.30 గంటలకు సుప్రభాత సేవ, తిరుప్పావై సేవాకాలం అనంతరం స్వామివారి గరుడ సేవ, ఉదయం 5 గంటల నుండి వైకుంఠ ద్వార దర్శనం నిర్వహిస్తామని తెలిపారు. ఆలయంలో నిర్వహించిన పల్లకి సేవలో భక్తులతోపాటు ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి, తుమ్మల గీత తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప నామస్మరణంతో మారుమ్రోగిన వివేకానందనగర్ కాలనీ

**- ఇరుముడులతో శబరిమలకు వెళ్లిన అయ్యప్ప స్వాములు**

**నార్సింగి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** కలియుగ ప్రత్యక్ష దైవమైన హరిహర తనయుడు అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు అయ్యప్ప మాలలు ధరించిన స్వాములంతా మంగళవారం ఇరుముడులతో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గండిపేట మండలం గౌలిదొడ్డి వివేకానందనగర్ కాలనీలో ఉన్న మైసమ్మ-పోచమ్మ ఆలయాలు మణికంఠుడి నామస్మరణంతో మారుమ్రోగాయి. గురుస్వాముల ఆశీర్వాదాలు అందుకొని మంగళవారం అమ్మవారి దేవాలయాల్లో ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాల ధారులు, భక్తులు చేసిన అయ్యప్ప శరణు ఘోషతో ఆ ప్రాంతమంతా అయ్యప్ప నామంతో దద్దరల్లింది. స్వాములను నార్సింగి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి, వట్టినాగులపల్లి మాజీ సర్పంచ్ గొల్ల స్వరూప నాగేష్ యాదవ్‌లు దగ్గరుండి సాగనంపారు. అనంతరం వారు మాట్లాడుతూ అనుక్షణం అయ్యప్ప నామాన్ని స్మరించడం వలన మనం చేసిన సర్వ పాపాలు తొలగిపోతాయన్నారు. హైందవ దర్మంలో ఏ పూజ చేసినా, ఏ పర్వదినం చేసినా దాని వెనుకాల ఆరోగ్య రహస్యం దాగి ఉంటుందని తెలిపారు.



గౌలిదొడ్డి వివేకానందనగర్‌లోని పోచమ్మ దేవాలయం నుంచి శబరిమలకు బయలుదేరి వెళ్తున్న స్వాముల దృశ్యం

చన్నీటి స్నానాలు చేయడం, కఠిక నేలపై పడుకోవడం, ఒంటిపూట భోజనం చేయడం, అనుక్షణం అయ్యప్ప నామస్మరణం చేయడం వంటి నియమాలన్నీ మనకు ఆరోగ్యంను ప్రసాదిస్తాయన్నారు. ఆరోగ్యం, మానసిక సంతృప్తి లభించడం వలన ఏటేటా లక్షలాది మంది అయ్యప్ప మాలలు ధరించి శబరిమలకు వెళ్తున్నారని తెలిపారు. ఈ వేడుకలో కాలనీ ప్రముఖులు బిక్షపతి, మల్లేష్ యాదవ్, బసంత్, నర్సింగ్‌రావ్, ప్రభాకర్, వేణు, కొండల్‌రెడ్డి, గురుస్వాములు ఆకుల తిరుపతయ్య, రఘు రెడ్డి, స్వాములు రామకృష్ణా, రవీందర్‌రెడ్డిలతో పాటు పెద్ద ఎత్తున కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

## 100 మంది విద్యార్థులతో అరుదైన అన్నమయ్య కీర్తనలు

**చిక్కడపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త :** ప్రముఖ సంగీత సంస్థ శ్రీ సాయి శ్రుతి మ్యూజిక్ అకాడమీ 22వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించనుంది. 21న నగరంలోని శ్రీ పద్మావతి కల్యాణ మండపం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం(సరూర్ నగర్ ) లో జరుగనుంది. అకాడమీ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమైన ప్రతి నోటా అన్నమయ్య పాట", 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. 2015 నుండి ఇప్పటివరకు ఈ కార్యక్రమం ద్వారా సుమారు 500కి పైగా అరుదైన అన్నమాచార్య కీర్తనలను విద్యార్థులకు బోధించి, అన్నమయ్య సంకీర్తనల ప్రచారంలో అకాడమీ విశేష సేవలు అందించింది. ఇంకా, తిరుమల తిరుపతి దేవస్థానాల (టి.టి.డె.) ద్వారా సుమారు 70 మంది కళాకారులు స్వరపరిచిన అన్నమయ్య కీర్తనలను సేకరించి, వాటిని అందరూ సులభంగా పాడుకొనే విధంగా రూపకల్పన చేసి, విద్యార్థులచే ప్రదర్శన మరియు ప్రచార కార్యక్రమాలు చేపట్టిన ప్రతి నోటా అన్నమయ్య పాట" దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు అకాడమీ డైరెక్టర్ శ్రీమతి గౌరీభట్ల వసుధామూర్తి తెలిపారు. అలాగే, ఈ కార్యక్రమం అకాడమీకి గర్వకారణంగా నిలుస్తూ, అకాడమీ ప్రధానాచార్యులు, ప్రముఖ సంగీత విద్వాంసులు శ్రీ గౌరీభట్ల లక్ష్మణ మూర్తి గారికి లభించిన సంగీత రత్న" పురస్కారాన్ని స్మరించుకునే సందర్భంగా నిలవనుంది. ఇది ఆయన చేసిన దీర్ఘకాల గౌరవంగా సంగీత వర్గాలు ప్రశంసిస్తున్నాయి. ఈ సందర్భంగా, 100 మంది విద్యార్థులతో 100 అరుదైన అన్నమయ్య కీర్తనల ద్వారా వేంకటేశ్వర స్వామికి స్వరార్చన చేయాలనే సంకల్పంతో, హరియవతారమే అతడితడు" అనే మకుటంతో సామూహిక సంకీర్తనార్చన నిర్వహించనున్నట్లు వర్ధమాన గాయని, ఈవెంట్ మేనేజర్ నందిని, కీబోర్డ్ కళాకారిణి, మ్యూజిక్ థెరపిస్ట్ యామిని ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి అతిథిధులుగా శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కె. భాస్కర్ రెడ్డి, శ్రీవేంకటేశ్వర కాలనీ రెసిడెంట్స్ వెల్ఫరె అసోసియేషన్ అధ్యక్షుడు జి. ధనరెడ్డి , మ్యూజిక్ టీచర్, స్వరమహతి కళాపరిషత్ వ్యవస్థాపకులు డా. బందనపూడి ఆదిత్యకిరణ్, ప్రముఖ రచయిత్రి, సాహితీ వేత్త అరుణ ధూళిపాళ, ప్రముఖ సంగీత గురువు ప్రఖ్యా జయశ్రీ పాల్గొంటారు.

## డ్రగ్స్ వాడకం జీవితాలను నాశనం చేస్తుంది

### ఈగిల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య

**జూబ్లీహిల్స్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మాదకద్రవ్యాల వాడకం యువత జీవితాలను నాశనం చేస్తుందని ఈగిల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య అన్నారు. మాదకద్రవ్యాల వాడకానికి దూరంగా ఉండటం, వాటి దరికి చేరకపోవడమే ప్రాణాలను కాపాడుతుందని ఆయన అన్నారు. డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో మాదక ద్రవ్యాల దుర్వినియోగ నివారణ అనే అంశంపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని ఎదుర్కోవడానికి వాటి వల్ల కలిగే అనర్థాలపై పూర్తి అవగాహన ఉండాలని, ఒక్కసారి వాటికి అలవాటు పడితే అదో వ్యసనంగా మారి బానిసలుగా తయారు అవుతారన్నారు. అటు తల్లిదండ్రులకు, ఇటు సమాజానికి ఇది చెడ్డపేరు తెస్తుందని, ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలను తన ప్రజెంటేషన్ తో వివరించారు. తెలంగాణ విముక్త డ్రగ్స్ గా తీర్చిదిద్దడం మనందరి సమిష్టి బాధ్యతని, యువత, భాద్యత గల పౌరులు ఈ దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వాడకం, దుర్వినియోగం వల్ల వ్యక్తి తన సహజ లక్షణాలను కోల్పోయి, నిత్యం మత్తు పదార్థాల కోసమే పరితపిస్తారని, అంతేకాకుండా వారి జీవితకాలం క్షీణిస్తుంది అని ఆయన హెచ్చరించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ యువత తమ బంగారు భవిష్యత్‌ని పాడు చేసుకోవద్దని, వ్యసనాలకు అలవాటు



సమావేశంలో మాట్లాడుతున్న సందీప్ శాండిల్య

పడొద్దని హితవు పలికారు. డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డ్రగ్స్ ఫ్రీ జోన్ అని ఆయన ప్రకటించారు. రానున్న రోజుల్లో తమ యూనివర్సిటీలో అభ్యసించే విద్యార్థులకు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలపై పూర్తి అవగాహన కల్పించి వారి సహాయంతో మాదక ద్రవ్యాల నివారణకు అవసరమైన ప్రచారాన్ని చేపడతామని ఆయన ప్రకటించారు. విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.పుష్పా చక్రపాణి మాట్లాడుతూ సామాజిక భాద్యతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, రానున్న రోజుల్లో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కంప్యూటర్ సైన్సు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. యల్. విజయ కృష్ణారెడ్డి, ఆ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. భట్టు, అన్ని విభాగాల డైరెక్టర్లు, డీన్లు, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

### బీహార్ ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేయాలి

**-ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ షకీల్**

**హైదరాబాద్ డిసెంబర్ 16,ప్రభాతవార్త :** బీహార్ ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ షకీల్ డిమాండ్ చేసారు. ఇది సాంస్కృతిక ఉగ్రవాదం అని, బీహార్‌లో నిర్వహించిన ఒక అవార్డు కార్యక్రమంలో మహిళ తలపై ఉన్న స్కార్ఫ్ (దుపట్టా)ను బహిరంగంగా తొలగించిన అవమానకర సంఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ చర్య మహిళల గౌరవం, స్వాభిమానంపై నేరుగా దాడి చేయడమే కాకుండా, భారతదేశంలోని విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు మరియు రాజ్యాంగ విలువలకు పూర్తిగా విరుద్ధంగా ఉంది. భారతదేశం అనేక మతాలు, సంస్కృతులు, సంప్రదాయాలతో కూడిన దేశం అని, ప్రతి పౌరునికి తన వ్యక్తిగత గుర్తింపు , ఆచారాలను గౌరవించబడే హక్కు ఉందన్నారు. ప్రజాప్రతినిధులు లేదా అధికారంలో ఉన్న వ్యక్తులు మహిళల వ్యక్తిగత గౌరవం , సాంస్కృతిక చిహ్నాలను అవమానించడం "సాంస్కృతిక ఉగ్రవాదం"..కు సమానం అని, ప్రజాస్వామ్య, సెక్యులర్ భారతదేశంలో దీనికి ఎటువంటి స్థానం లేదనే. ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ స్పష్టంగా చెబుతోందని, మహిళల గౌరవం, సాంస్కృతిక వైవిధ్యం మరియు రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ఎలాంటి రాజీ లేదు. ఇటువంటి సంఘటనలను అన్ని స్థాయిల్లో తీవ్రంగా ఖండించారు.

### గుర్తు తెలియని వ్యక్తి మృతి

**బేగంపేట డిశంబరు 16, ప్రభాతవార్త**

రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని ప్యారడైజ్ హోటల్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉండటాన్ని గుర్తించిన స్థానికులు రాంగోపాల్‌పేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే అతను మృతి చెందిన ట్లు పోలీసులు గుర్తించారు. అతని గురించి సమీపంలో విచారించగా అతను బిచ్చగాడు అయి ఉంటాడని తెల్సిందన్నారు. మృతుని వయసు సుమారు 50నుంచి 55సంవత్సరాలు ఉంటుందని, వంటిపై బ్లూకలర్ రౌండ్ నెక్ ఫుల్ స్లీవ్ టీషర్టు ధరించాడని, చెస్ట్‌మీద, కుడి చేతిపై టాటూస్ ఉన్నాయని, మృతుడు హిందువుగా గుర్తించామన్నారు. గం11.30నిలకు ఎఎస్సై కె.రామచందర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుని ఆచూకి తెల్సిన వారు రాంగోపాల్‌పేట పోలీసుస్టేషన్‌లో గానీ డయల్ 100కు గానీ సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

### తెలుగు భాష సంస్కృతి చరిత్రకు బాపురమణల సేవ ఎనలేనిది : డా. కె.వి.రమణాచారి

**నాంపల్లి, డిసెంబరు 16 ప్రభాతవార్త :** తెలుగు భాష, సంస్కృతి, చరిత్రకు బాపు రమణలు ఎనలేని సేవచేసి ఈ భాష, సంస్కృతి, చరిత్ర ఉన్నంతవరకు కూడా మన మనస్సుల్లో, మెదడులలో ఉండే మహానుభావులు బాపు రమణలని, బాపు జయంతి సందర్భంగా వారిపేర పురస్కారాలను గత దశాబ్ద కాలంగా నిర్వహిస్తున్న బాపురమణ అకాడమీ సుబ్బరాజు, బ్నిం లు చేస్తున్న ఎంతో పవిత్రమైన కార్యక్రమమని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. బాపును తలచుకోవడం, కొలుచుకోవడం మనం చేసుకున్న పుణ్యమని అభిప్రాయపడ్డారు. బాపురమణ అకాడమీ హైదరాబాద్, ఆత్రేయపురం ఆధ్వర్యంలో నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో 11వ బాపురమణ పురస్కారాల ప్రదానోత్సవం నేత్రపర్వంగా జరిగింది. బాపురమణ అకాడమీ కార్యదర్శి వేగిరాజు సుబ్బరాజు నిర్వహణలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులు డా. కె.వి.రమణాచారి, నేరెళ్ల శారద, సుధాకర్, శరత్, అకాడమీ గౌరవ కార్యదర్శి బ్నిం తదితరులు బాపు జయంతి పురస్కరించుకుని ప్రముఖ కార్టూనిస్టు సుభానికి బాపు పురస్కారం;



పురస్కార గ్రహీతలతో రమణాచారి, శారద, సుధాకర్, బ్నిం, సుబ్బరాజు తదితర అతిథులు

ప్రముఖకవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావుకు రమణ పురస్కారం; ప్రముఖ సినీనటుడు, నిర్మాత, మాజీ ఎంపి మాగంటి మురళీమోహన్‌కు జీవిత సాఫల్య పురస్కారం ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపారు. అనంతరం ప్రముఖ కార్టూనిస్ట్ సుభాని కార్టూన్ పుస్తకం, కార్టూనిస్టు రామకృష్ణ ఫౌండేషన్ సమర్పించిన బొమ్మన్ కార్టూన్ల పుస్తకాలను ఆవిష్కరించారు. చివరిగా పురస్కారగ్రహీతలు తమ స్పందనలో బాపు, రమణ, అకాడమీల సేవలను వల్లెవేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత అట్లూరి పూర్ణచందర్‌రావు, నటుడు బెనర్జీ, సీనియర్ పాత్రికేయుడు నడింపల్లి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమంలో 'నయా వేడుకలపై' కీలక ఆదేశాలు

**- పశ్చిమ మండల అదనపు డిసిపి గోవర్ధన్**

**జూబ్లీహిల్స్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** పబ్బులు, క్లబ్బులకు నిలయమైన పశ్చిమ మండలంలో నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి అధికారులు కీలక ఆదేశాలను జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం వెస్ట్ జోన్ పరిధిలోని త్రీ స్టార్, అంతకుమించిన హోటళ్ళ, క్లబ్బులు, బార్లు, రెస్టారెంట్లు, పబ్బుల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పశ్చిమ మండల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు అదనపు డీసీపీ టి. గోవర్ధన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. సమావేశంలో బంజారాహిల్స్ ఏసీపీ, జూబ్లీహిల్స్ డివిజన్ ఇన్‌చార్జి సామల వెంకటరెడ్డి, జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ కె. వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ డిసెంబర్ 31 రాత్రి ప్రత్యేక కార్యక్రమాలు లేదా టికెట్ ఈవెంట్లు నిర్వహించే యాజమాన్యాలు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. పోలీస్ అనుమతి లేని కార్యక్రమాలపై కేసులు నమోదు చేయడమే కాకుండా సంబంధిత యాజమాన్యాలపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రాత్రి 10 గంటల తర్వాత అవుట్‌డోర్ సౌండ్ సిస్టమ్‌లు నిలిపివేయాలని, ఇండోర్ (మూసివేసిన) ప్రాంగణాల్లో మాత్రమే అనుమతించిన సమయం రాత్రి 1 గంట వరకు, శబ్ద పరిమితుల్లోనే సౌండ్ సిస్టమ్‌లు వినియోగించాలన్నారు. మైనర్లకు పబ్బులు, బార్లు లేదా జంటల కోసం నిర్వహించే కార్యక్రమాల్లో ప్రవేశం లేదని, వారికి మద్యం సరఫరా చేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖ అనుమతించిన సమయాలకే మద్యం విక్రయాలు జరగాలని, అసభ్యకరమైన నృత్యాలు, ప్రదర్శనలు, సంకేతాలకు తావివ్వకూడదని ఆదేశించారు. డ్రగ్స్, మత్తు పదార్థాల వినియోగం లేదా విక్రయాలు పూర్తిగా నిషేధమని, ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేందుకు ప్రజల సహకారం కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు డీసీపీ గోవర్ధన్, చిత్రంలో ఏసీపీ వెంకటరెడ్డి, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి ఉన్నారు

## టిటిడి శ్రీవారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

**సైఫాబాద్, డిసెంబరు 16 ప్రభాతవార్త:** హిమాయత్‌నగర్‌లోని టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం ధనుర్మాసం ఉత్సవాలు ప్రారంభమైనాయి. ఉదయం నుంచి సాయంత్రం రాత్రి వరకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. దేవాలయంలో ప్రతి రోజు 300 మంది భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం జరుగుతున్నది. ఈ మేరకు శ్రీవారి దేవాలయం లోకల్ అడ్వయిజరీ కమిటీ అధ్యక్షుడు, జనసేన రాష్ట్ర కన్వీనర్ ఎన్.శంకర్‌గౌడ్ అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. అలాగే శ్రీవారి నూతన సంవత్సరం క్యాలెండర్లు, డైరీల విక్రయం పెద్ద ఎత్తున జరుగుతున్నది. ఈ నెల 30వ తేదీన జరిగే వైకుంఠ ఏకాదశిమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.

### డివిజన్‌ల పునర్విభజన సక్రమంగా నిర్వహించాలి

**మునిసిపల్ అధికారులకు వినతి పత్రం సమర్పణ**




అధికారులకు వినతిపత్రాన్ని సమర్పిస్తున్న బిఆర్ఎస్ అడిక్ మెట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కె.సురేందర్, అనురాధ తదితరులు

**చిక్కడపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త :** ముషీరాబాద్ నియోజకవర్గం లో డివిజన్ ల పునర్విభజన సక్రమంగా నిర్వహించాలని కోరుతూ బి ఆర్ ఎస్ అడిక్ మెట్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కె.సురేందర్ నేతృత్వంలో మంగళవారం ప్రతినిధి బృందం సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. పునర్ విభజన గందరగోళంగా చేశారని, ఒక డివిజన్లో 50 వేల ఓట్లు ఉండగా, మరొక డివిజన్లో 20వేల ఓట్లు ఉన్నాయని, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచనల మేరకు సర్కిల్ 15లో ఈ డివిజన్లో పునర్విభజన సక్రమంగా నిర్వహించాలని కోరుతూ మున్సిపల్ ఫార్మాట్లో వినతి పత్రం సమర్పించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మహిళా నాయకురాలు అనురాధ పాల్గొన్నారు.

### తెలంగాణ ఉత్తమ విశ్వవిద్యాలయంగా కావేరి విశ్వవిద్యాలయం




**హైదరాబాద్ డిసెంబర్ 16,ప్రభాతవార్త :** తెలంగాణ ఉత్తమ విశ్వవిద్యాలయంగా కావేరి విశ్వవిద్యాలయం గెలుచుకుంది. ఇటీవల దేశ రాజధాని న్యూ ఢిల్లీలో జరిగిన ప్రైడ్ అఫ్ నేషనల్ అవార్డ్స్ కార్యక్రమంలో ఆ వర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ వి.ప్రవీణ్ రావు అందుకున్నారు. వెటరన్స్ ఇండియా, అల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, నేషనల్ బోర్డు అఫ్ ఆక్రిడిటేషన్ , అసోసియేషన్ అఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన అవార్డును కావేరి వర్సిటీ సొంతం చేసుకుంది. జాతివాదం దేశభక్తి , దేశ నిర్మాణ స్థాయిలో ఉన్నతంగా వ్యవహరించడం, యువశక్తి ప్రోత్సాహం , నాయకత్వం, సమాజ సేవా కార్యక్రమాలు, విద్యార్థులను భవిష్యత్తు దేశ నిర్మాణకారులుగా మలచిన విలువల ఆధారంగా విద్యా కార్యక్రమాల అమలు వంటి అంశాల ఆధారంగా ఈ అవార్డు అందుకున్నారు. జి.వి భాస్కర్ రావు మాట్లాడుతూ ఈ అవార్డు కేవలం గత విజయాలను మాత్రమే గౌరవించటమే కాకుండా, సాంప్రదాయ విద్యా విధానాలు , జాతీయ విలువలపై ఆధారపడిన మార్పు కలిగించగల విద్యా కార్యక్రమాన్ని కొనసాగించడంలో విశ్వవిద్యాలయ బాధ్యతను కూడా బలోపేతం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాక్ ఎన్ బి ఏ చైర్మన్ ప్రొఫెసర్ అనిల్ సహస్రబుధే , కేంద్రం రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్, ఏపిసి టి ఈ చైర్మన్ ప్రొఫెసర్ టి.జి. సీతారాం, ఏఐయు అధ్యక్షుడు ప్రొఫెసర్ వినయ్ కుమార్ పాథక్ తదితరుల సమక్షంలో పురస్కారం అందుకున్నారు. కార్యక్రమంలో కావేరి వర్సిటీ రిజిస్ట్రార్, వివిధ విభాగాధిపతులు, ఫాకల్టీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలంటే ఆర్టీసి బస్సులోనే ప్రయాణించాలి : శరత్‌చంద్ర

**- ఓంనగర్ - సికింద్రాబాద్‌కు నూతన బస్సు ప్రారంభం**



కిస్మత్‌పూర్ ఓం నగర్ నుంచి సికింద్రాబాద్ వరకు వెళ్లే ఆర్టీసి బస్సు ప్రారంభోత్సవంలో పాల్గొన్న డిసి శరత్‌చంద్ర.

**నార్సింగి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలంటే ఆర్టీసి బస్సులలోనే ప్రయాణించాలని బండ్లగూడ సర్కిల్ డిసి శరత్‌చంద్ర పేర్కొన్నారు. మంగళవారం కిస్మత్‌పూర్ ఓంనగర్ కాలనీ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లేందుకు నూతన ఆర్టీసి బస్సు(5కె/188)ను మాజీ ఎంపిటిసి సురేష్‌గౌడ్‌తో కలిసి డిసి ప్రారంభించారు. ఈ సందర్భంగాంగా ఆయన మాట్లాడుతూ బండ్లగూడ సర్కిల్ పరిధిలో పెద్ద ఎత్తున కొత్త కాలనీలు ఏర్పడ్డాయని, చాలా వరకు కాలనీల్లో ఆర్టీసి బస్సుల సౌకర్యం లేక ప్రజలు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించే వారన్నారు. అనేకమార్లు స్థానిక నాయకులు ఆర్టీసి అధికారులను కలిసి మా ప్రాంతాలలో బస్సులు నడుపాలని కోరగా ఇప్పుడు కొత్త రూట్‌లో బస్సును ప్రారంభించడం సంతోషకరంగా ఉందన్నారు. ప్రజలు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించాలని సూచించారు. ప్రతీ రోజు ఈ బస్సు 24.ట్రిప్పులు తిరుగుతుందని, ఆర్టీసి సేవలు స్థానిక కాలనీ వాసులంతా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బస్‌డిపో మేనేజర్ శేఖర్‌రెడ్డి, ప్రతినిధులు సుశీల, అనంతయ్య, ఓంనగర్ కాలనీ అధ్యక్షులు శ్యాములుగౌడ్, స్థానికులు బాలాజీ, లక్ష్మణ్, స్వామి, బాల్‌రాజ్, హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

### బాలసుబ్రమణ్యం విగ్రహం ఏర్పాటుపై హర్షం



బాలసుబ్రమణ్యం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కుమార్‌చౌదరియాదవ్

**సైఫాబాద్, డిసెంబరు 16 ప్రభాతవార్త:** ప్రముఖ గాయకుడు, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత ఎస్.పి. బాలసుబ్రమణ్యం విగ్రహాన్ని సోమవారం రవీంద్రభారతి ప్రాంగణంలో ప్రతిష్ఠించడం పట్ల సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి అధ్యక్షుడు గోంటి కుమార్‌చౌదరియాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆయన విగ్రహాన్ని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ఆవిష్కరించడం తెలుగు ప్రజలకు ఎంతో గర్వకారణమన్నారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో బాలసుబ్రహ్మాణం చిత్రపటానికి ఆయన పాలాభిషేకం చేసి మాట్లాడారు. కవుల, కళాకారులు, రచయితలు, జర్నలిస్టులకు కులం, మతం, ప్రాంతం, పశుపక్షాల భేదం ఉండదన్నారు. తెలుగు, హిందీ, కన్నడ, తమిళం మొత్తం 16 భాషల్లో వేలాది పాటలు పాడి కోట్లాది మంది హృదయాలలో ఆయన చిరస్థాయిగా బాలసుబ్రమణ్యం నిలిచిపోయారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కుమార్‌చౌదరియాదవ్, సిఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంఘం జాతీయ అధ్యక్షుడు లాక వెంగారావుయాదవ్, బిసి నేతలు ఓరుగంటి వెంకటేశం యాదవ్, మత్త సురేష్‌యాదవ్, బాబూ పూర్ణచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### 18న క్రైస్తవుల సమస్యలపై చర్చా కార్యక్రమం

**సైఫాబాద్, డిసెంబరు 16 ప్రభాతవార్త:** గత రెండేళ్ళ కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం క్రైస్తవ సమాజానికి చేసిన పురోగతి అనే అంశంపై చర్చించేందుకు ఈ నెల 18వ తేదీన బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో చర్చా వేదిక నిర్వహిస్తున్నామని ఆల్ ఇండియా దళిత క్రైస్తవ సంఘాల సమాఖ్య, క్రిష్టియన్ పొలిటికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు జెరుసలాం మత్తయ్య తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో క్రైస్తవులకు ఇచ్చిన హామీలు నాంపల్లి మైనార్టీపై డిక్లరేషన్, సికింద్రాబాద్ క్రిస్టియన్ డిక్లరేషన్ తదితర అంశాలపై చర్చ జరుగుతుందని చెప్పారు. ఈ చర్చా కార్యక్రమంలో పాల్గొనాలని అన్ని రాజకీయ పార్టీలను, క్రైస్తవ సంస్థల ప్రతినిధులు, మేధావులను ఆహ్వానించడం జరిగిందని ఆయన వివరించారు. ఈ చర్చా కార్యక్రమంలో క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.



సర్పంచ్ శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న ముదిరాజ్ సంఘం ప్రతినిధులు

## నూతన సర్పంచ్‌కు ఘన సన్మానం

**చిన్నకోడూరు, డిసెంబరు 16, ప్రభాతవార్త :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు, ప్రజల సహకారంతో ముదిరాజ్ కులానికి చెందిన ఇట్టబోయిన శ్రీనివాస్ సర్పంచ్‌గా గెలుపొందారని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్‌ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని పెద్దమ్మ ఫంక్షన్ హాల్‌లో నూతన సర్పంచ్‌గా గెలుపొందిన ఇట్టబోయిన శ్రీనివాస్‌ను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అన్ని వర్గాలను కలుపుకొని గ్రామాభివృద్ధికి పాటుపడాలన్నారు. సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కాముని ఉమేష్‌చంద్ర, మాజీ ఎంపిపి వైస్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్ కన్నారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ తడకమడ్ల శ్రీకాంత్, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు చెరుకు పెద్దులు, భైరి యాదగిరి, కోరబోయిన శ్రీనివాస్, జంగిటి ఆనందం, కుందేళ్ల దశరథం, దేశెట్టి స్వామి, పెసర భాస్కర్, గుండు భాస్కర్, బంకపోచయ్య, అంబంటి కనకయ్య, ఇట్టబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సర్పంచులకు సన్మానం



బిఆర్ఎస్ నూతన సర్పంచులను సన్మానించిన దృశ్యం

**జగదేవ్‌పూర్, డిసెంబరు 16 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందగా మంగళవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో అలిరాజపేట గ్రామ సర్పంచ్ రాచమల్ల ఎల్లేష్, ధర్మారం గ్రామ సర్పంచ్ స్రవంతి వెంకటేష్, బస్వాపూర్ సర్పంచ్ ఆలేటి లోలాకర్‌రెడ్డి, తీగుల్ సర్పంచ్ రజిత పరశురాం, తిమ్మాపూర్ సర్పంచ్ పోసాన్‌పల్లి రాజు, జంగంరెడ్డిపల్లి సర్పంచ్ చెరుకు రజిత అశోక్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు రాజలింగం, సంధ్య శ్రీనివాస్, బత్తిని రాజు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పనగట్ల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామాల్లో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడం జరిగిందని తెలిపారు. రానున్న ఎంపిటిసి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ హవా కొనసాగుతుందని, మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రిగా కెసిఆర్ కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనకయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం, కనకారెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### 20న నూతన సర్పంచ్‌లు, వార్డు సభ్యుల

## ప్రమాణ స్వీకారం : ఎంపిడివో రాంరెడ్డి

**జగదేవ్‌పూర్, డిసెంబరు 16 (ప్రభాతవార్త):** స్థానిక సంస్థల మొదటి విడత ఎన్నికల్లో భాగంగా జగదేవ్‌పూర్ మండల వ్యాప్తంగా 25 గ్రామ పంచాయతీల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఈనెల 20వ తేదీన ప్రమాణస్వీకారం చేయించనున్నట్లు జగదేవ్‌పూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.రాంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 25 గ్రామపంచాయతీలు ఉండగా 5 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంకాగా, 20 గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించామన్నారు. ఎన్నికల నిర్వహణకు సహకరించిన పోలీస్ శాఖ, వివిధ శాఖల సిబ్బందికి, ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఎన్నికల్లో పాల్గొన్నారని, ఇది అన్ని శాఖల అధికారులతో సాధ్యమైందని అన్నారు.

## నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకారం

**మర్కుక్, డిసెంబరు 16 (ప్రభాతవార్త):** ఈనెల 20వ తేదీన మండలంలోని 16 గ్రామపంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులతో ప్రమాణస్వీకారం నిర్వహించనున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి విక్రమ్ తెలిపారు. మంగళవారం ఎంపిడివో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మర్కుక్ మండలంలో మొత్తం 16 గ్రామపంచాయతీలకు గానూ 2 గ్రామాలు ఎర్రవల్లి, నర్సన్నపేట ఏకగ్రీవం కాగా మిగిలిన 14 గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించామన్నారు. ఎన్నికల నిర్వహణకు సహకరించిన ఎన్నికల అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది, ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి మండల అధ్యక్షునికి సన్మానం



ఐలయ్యను సన్మానిస్తున్న సాయిరెడ్డి రాంరెడ్డి

**మర్కుక్, డిసెంబరు 16 (ప్రభాతవార్త):** బిజెపి జగదేవ్‌పూర్ మండల అధ్యక్షుడు ఐలయ్య స్వగ్రామం చాట్లపల్లిలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సతీమణి రజిని సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి మర్కుక్ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి మంగళవారం ఐలయ్యను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సాయిరెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ జగదేవ్‌పూర్ మండలంలో చాట్లపల్లి సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ స్థానాన్ని బిజెపి బలపరిచిన అభ్యర్థులే విజయం సాధించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు అందజేత

**చిలిపిచెడ్, డిసెంబరు 16 ప్రభాతవార్త :** మూడో విడత పంచాయతీ ఎన్నికల బ్యాలెట్‌బాక్స్ డిస్ట్రిబ్యూషన్ మంగళవారం చిలిపిచెడ్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. 17 గ్రామాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్స్‌లను ఎన్నికల సిబ్బందికి మెదక్ ఆర్డిఓ రమాదేవి చిలిపిచెడ్ మండల ఎలక్షన్ ఆఫీసర్ రమాదేవి అందజేశారు. వివిధ గ్రామాలకు వెళుతున్న సిబ్బందికి తగు సూచనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ సహదేవ్, ఎస్సై నర్సింలు, ఎంఈఓ విటల్, పాల్గొని ఎన్నికలకు సంబంధించిన సామాగ్రిని ఎసిబ్బందికి అందజేశారు.



బ్యాలెట్ బాక్సులు అందజేస్తున్న అధికారులు

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటాం

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



చింతల స్వామిని పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పుతున్న మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు

**నిజాంపేట (రామయంపేట), డిసెంబర్ 16, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీలో కోవర్టులు ఉండడం వల్ల స్థానిక ఎన్నికల్లో కొన్ని స్థానాలలో ఓడిపోవడం జరిగిందని, తమ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన జర్నలిస్టు రంగా రాధా కిషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు ఆయన గంట పాటు మీడియాతో మాట్లాడి టిఆర్ఎస్ పై నిప్పులు చెరిగారు. స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్‌లో కోవర్టులు ఉండడంవల్ల బిజెపి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారని మీడియా సమావేశంలో తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్లలో కెసిఆర్ కుటుంబం దోచుకోవడం... దాచుకోవడమేగా పనిగా పెట్టుకుని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లలోనే సంక్షేమ అభివృద్ధి పనులు చేపడుతుందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ప్రజలకు ఇచ్చిన హామీలను సంక్షేమ పథకాలను ప్రారంభించామని, మిగిలిన దశలవారీగా నెరవేరుస్తామని తెలిపారు..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీ, ఉచిత కరెంటు, రైతుబంధు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందన్నారు. కావాలని కాంగ్రెస్ పార్టీలోనే కొందరు కోవర్టులు టిఆర్ఎస్, బిజెపి పార్టీలకు మద్దతుగా ఉంటూ పార్టీకి చెడ్డపేరు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఎవ్వరు ఎన్ని ఎత్తుగడలేసిన కాంగ్రెస్ పార్టీకి నష్టం ఏం జరగదని, పార్టీలో ఇప్పుడు ఉన్న కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకుంటామని తెలిపారు. అనంతరం కల్వకుంట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయిన రంగ రాజకిషన్‌కు నిజాంపేట రామాయంపేట ఉమ్మడి మండలాల బాధ్యతను అప్పగిస్తున్నామని, గ్రామంలో గ్రామ ప్రజలకు ఏదైనా సమస్య ఉన్నట్లయితే రంగ రాజాకిషన్ దృష్టికి తీసుకురావాలని కోరారు. వాటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే కల్వకుంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ చింతల స్వామి తో పాటు సుమారు 80 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి, నాయకులు చౌదరి సుప్రభాత రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, పార్టీ నాయకులు రవీందర్‌రెడ్డి, గజవాడ నాగరాజు, చింతల స్వామి, మహేందర్ రెడ్డి, భాస్కర్‌గౌడ్, రమేష్‌రెడ్డి, వెంకటేశం, రాజేష్, తదితరులు పాల్గొన్నారు..



రూట్ బస్‌లను ప్రారంభించిన అధికారులు

## నేడు మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలు

### 268 పోలింగ్ కేంద్రాలు 6 రూట్లు 536 మంది పోలింగ్ సిబ్బంది

**నర్సాపూర్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మండలంలో స్థానిక సంస్థల మూడో విడత ఎన్నికల నేపథ్యంలో అధికారులు ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు అన్నీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మధులత మాట్లాడుతూ నర్సాపూర్ మండలంలో 35 గ్రామ పంచాయతీలుండగా 2 గ్రామ ంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగతా 33 గ్రామ పంచాయతీలకు గాను మొత్తం 268 పోలింగ్ కేంద్రాలు కేంద్రాలు ఏర్పాటు చేయగా 536 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. మండలంలో మొత్తం 6 రూట్ల ను ఏర్పాటు చేయగా 12 మంది రూట్ ఆఫీసర్లను ఇద్దరి ఆర్ ఓ లను 36 మంది స్టేజ్ ఆఫీసర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ మేరకు అన్ని కేంద్రాల్లో ఓటర్లకు సంబంధించిన సౌకర్యాలు వసతులు కల్పించినట్లు ఆమె తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అల్లర్లు అలజడులు జరగకుండా 536 మంది పోలీసుల బలగాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలను పాటించి ఈ స్థానిక సంస్థల గ్రామపంచాయతీల సర్పంచుల ఎన్నికలను సజావుగా ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు ఓటర్లు సహకరించాలని ఎంపీడీవో మధులత కోరారు.

## వానరానికి అంత్యక్రియలు

**గజ్వేల్, డిసెంబరు 16 (ప్రభాతవార్త):** అనారోగ్యంతో విగతజీవిగా పడివున్న వానరానికి గజ్వేల్ బిజెపి సీనియర్ నాయకుడు నాయిని సందీప్ మంగళవారం అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని సందీప్ మాట్లాడుతూ గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో ఒక వానరం విగతజీవిగా పడి ఉందని కాలనీవాసులు ఇచ్చిన సమాచారంతో అక్కడికి చేరుకొని వానరాన్ని తీసుకెళ్లి కల్పకవనం అర్బన్ పార్క్‌లో అవినాష్‌చారి, స్వామియాదవ్‌లతో కలిసి అంత్యక్రియలు (పూడ్చివేయడం) జరిగిందని తెలిపారు.

## నిబంధనలు పాటించని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**ఘట్‌కేసర్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి ఘట్‌కేసర్ సర్కిల్ ఎన్‌ఎఫ్‌సినగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న కట్టడాలపై చర్యలు తీసుకోవాలని బొక్క కృష్ణారెడ్డి, వేముల మహేశ్వర్‌గౌడ్‌లు జిహెచ్‌ఎంసి ఎల్‌బి నగర్ జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. సర్వేనంబర్ 179 నుంచి 356 వరకు ఉన్న లేఔట్లలో ప్లాట్ల యాజమానులు ఎలాంటి సెట్‌బ్యాక్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ పనులు చేస్తున్నారని విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జిహెచ్‌ఎంసిలో ఘట్‌కేసర్ మున్సిపాలిటీని విలీనంచేయడంతో భవిష్యత్ పట్టణ ప్రణాళికకు ఆటంకం కల్గకుండా సక్రమంగా నిర్మాణాలు జరిగేలా చూడాలని కోరారు. కొందరు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇళ్ల నిర్మాణ పనులు చేపడుతున్నారని వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని కృష్ణారెడ్డి, మహేశ్వర్‌గౌడ్‌లు జోనల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

## నేడు గురుకుల్ పరిరక్షణ సమితి సమావేశం

**ఘట్‌కేసర్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ గురుకుల్ పరిరక్షణ సమితి సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు సమితి కన్వీనర్ అంకం సురేశ్‌కుమార్ యాదవ్ తెలిపారు. గురుకుల్ కళాశాల ఆవరణలో ఉదయం 10 గంటలకు సమావేశం ఏర్పాటు చేశామని, జిపిఎస్ సభ్యులు, పూర్వ విద్యార్థులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, వాకర్స్ అసోసియేషన్, యువజన సంఘాల సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు. గురుకుల్ నిర్వహణ, మరుగుదొడ్ల నిర్మాణ పనులు, టీచర్ల బదిలీ, విద్యావాలంటీర్ల నియామకం, విద్యార్థుల సమస్యలపై చర్చించడం జరుగుతుందని అందరూ తప్పకుండా పాల్గొనాలని సురేశ్‌యాదవ్ పేర్కొన్నారు.

## గ్రామ పంచాయతీ భవనాలకు రంగులు

### 20న ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు

**నందిగామ, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మండలంలో ఈనెల 20న జరగనున్న ప్రమాణ స్వీకారోత్సవ సందర్భంగా గెలిచిన సర్పంచులు పంచాయతీ భవనాలకు రంగులువేయిస్తూ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కార్యాలయంలో కొత్తగా ఫర్నిచర్, పాత గోడలకు రంగులు వేయిస్తూ ముస్తాబు చేస్తున్నారు.

## చర్చి ధ్వంసం చేసిన వ్యక్తుల అరెస్ట్

**దౌల్తాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండలంలోని ఈర్లపల్లి గ్రామంలో సోమవారంరోజు ఉదయం కొంతమంది వ్యక్తులు స్థానికంగా ఉన్న చర్చిపై దాడిచేసి, ఫర్నీచర్ ధ్వంసం చేసి నిప్పంటించిన ఘటనలో మంగళవారం 9 మంది వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు దౌల్తాబాద్ ఎస్సై బి.రాజ్‌కుమార్ తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై తెలిపారు.

## పేదల ఇళ్ల స్థలాలపై ప్రత్యేక సమావేశం

**కొడంగల్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో నిరుపేదలకు ఇళ్ళ స్దలాలు కేటాయించేందుకు హౌసింగ్‌శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ దశరత్ స్దానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్తిగా నివాస స్దలాలు లేని వారు ఎంతమంది ఉన్నారు. రోడ్డు పక్కన ఎంతమంది స్థలాలు కాని, ఇళ్ళులేనివారు ఎంత మంది ఉన్నారు అనే అంశాలకు సంభందించి స్దానిక అధికారులతో ఆయన చర్చించారు. అందుకు సంభందించిన లిస్టును మరోసారి పరిశీలించి అర్హులను పారదర్శకంగా ఎంపిక చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్‌న డిఇఇ చందర్, ఎఇ భాస్కర్, మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్, తహశీల్దార్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తూప్రాన్ ఆర్డీవో జయచంద్రరెడ్డి

## మండలంలో 178 పోలింగ్ కేంద్రాలు : ఆర్డీవో

**వెల్దుర్తి, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మండలంలో 178 పోలింగ్ కేంద్రాలు నాలుగు రూట్లు 498 పోలింగ్ సిబ్బంది ఎన్నికల్లో పాల్గొంటున్నారని తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం నాడు మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఆయన మాట్లాడుతూ ఓటర్లకు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆయన అన్నారు పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని పంపిణీ. బ్యాలెట్ బాక్సులను ఆర్డిఓ పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఓటర్లు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు మండలంలో మూడో విడత బుధవారం జరుగుతుండగా ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందన్నారు బుధవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంట గంట వరకు గ్రామాల్లో పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ సిబ్బందికి కేటాయించిన గ్రామాలను చూసుకొని ఇతర సిబ్బందితో కలిసి పోలింగ్ సామాగ్రి బ్యాలెట్ బాక్సులు డైరెక్ట్ పేపర్లు ఇతర సామాజిక తీసుకొని వాటిని సరిచూసుకొని వారి కేటాయించిన వాహనాల్లో ఆయా గ్రామాలకు చేరుకోవాలన్నారు. మండలంలో 24 వేల 952 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 11 990 స్త్రీలు 12,962 మంది ఉన్నారని అన్నారు ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినిని చేసుకోవాలని తెలిపారు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల అధికారి సాంబయ్య, తదితరులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే నిర్మించాలి

### భాజపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం

**చేవెళ్ల, డిసెంబరు 16, ప్రభాతవార్త :** చేవెళ్లలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని భాజపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం డిమాండ్ చేశారు. మంగళవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రెండేళ్ల క్రితం ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనం కోసం రూ.17.50 కోట్లు మంజూరైన ఎందుకు పనులు చేపట్టడం లేదని ప్రశ్నించారు. ఇప్పటి వరకు కనీసం భూసేకరణ సైతం చేపట్టలేదని విమర్శించారు. గతంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించామని, ఆ రోజు ఆయన చేవెళ్లలో స్థలం చూయించానని చెప్పడం జరిగిందన్నారు. కానీ ఇప్పటివరకు పని కొంచెం ఒక సెంటు కూడా పని జరగడం లేదని, అతి త్వరలోనే ఈ 100 పడకల హాస్పిటల్ ని పూర్తి చేయకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ రాస్తారోకోలు, రిలే నిరాహార దీక్షలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి మండల అధ్యక్షులు శ్రీకాంత్ బిజెపి నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి ఆంజనేయులు గౌడ్ శర్వలింగం వెంకట్ రెడ్డి జై శంకర్ ఇంద్రసేన రెడ్డి సత్యనారాయణ అశోక్ శ్రీనివాస్ పాగా వెంకటేష్ తిరుపతి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అభిషేకర్ రెడ్డి రాజు మహేందర్ రెడ్డి గణేష్ మిట్టు శివ పాల్గొన్నారు.

## కొనాయపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### సర్పంచ్ ధనలక్ష్మి రామకృష్ణ ముదిరాజ్

**కేశంపేట, డిసెంబరు 16, ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలో కొనాయపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన సొప్పరి ధనలక్ష్మి రామకృష్ణ ముదిరాజ్‌లకు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ఎల్లనమోని అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌గా గెలుపొందిన ధనలక్ష్మి రామకృష్ణ ముదిరాజ్‌లకు కెటిఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కొనాయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రధాన సమస్యలు, అభివృద్ధి అవసరాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. సర్పంచ్ ధనలక్ష్మి రామకృష్ణ ముదిరాజ్‌లు మాట్లాడుతూ, కొనాయపలిలో మౌలిక వసతుల అభివృద్ధి అత్యవసరమని పేర్కొన్నారు. వ్యవసాయంపై ఆధారపడే రైతులకు సాగునీటి సదుపాయాలు మెరుగు పరచాలని, రైతు సంక్షేమ పథకాల అమలు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో కెటిఆర్ సానుకూలంగా స్పందిస్తూ, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని తెలిపారు. కొనాయపల్లి గ్రామ ప్రజల సమస్యలను సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. సమావేశం అనంతరం సర్పంచ్ ధనలక్ష్మి రామకృష్ణ ముదిరాజ్‌లు మాట్లాడుతూ, కొనాయపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అభివృద్ధిఫలాలు ప్రతి ఇంటికీ చేరేలా నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వాక్డవత్ హనుమంత్ నాయక్, వార్డు సభ్యులు రంగు నర్సింహులు, గోపు రాము, సొప్పరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్‌ఒబి, సిసిరోడ్లు, డ్రైనేజీ పనులకు నిధులు ఇవ్వండి

**ఘట్‌కేసర్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో అసంపూర్తిగా ఉన్న రైల్వేవంతెన నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ జేఏసీ నాయకులు హైదరాబాద్ జిహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, కమిషనర్ ఆర్‌వి.కర్ణన్‌లను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఘట్‌కేసర్ ఆర్‌ఓబి పనులు పూర్తి చేయించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయడంతో పాటు కాలనీల్లో భూగర్భడ్రైనేజీ, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీని జిహెచ్‌ఎంసీలో విలీనం చేశారని ప్రజాసమస్యలు తీరకపోవడంతో కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నగరంలో కలిసినందున స్థానికంగా అభివృద్ధి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జేసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, సలహాదారులు రేసు లక్ష్మారెడ్డి, సభ్యులు బచ్చు నగేశ్‌కుమార్‌గుప్తా, అల్లు కమలాకర్, పల్లె విజయ్‌గౌడ్,



నాచగిరిలో గిరి ప్రదక్షణ నిర్వహిస్తున్న దృశ్యం

## నాచగిరిలో ఘనంగా గిరి ప్రదక్షణ

### -ప్రారంభించిన శ్రీ మాధవానంద సరస్వతి

**వర్గల్, డిసెంబరు 16 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో మంగళవారం స్వామివారి జన్మనక్షత్రం స్వాతి పురస్కరించుకొని గిరి ప్రదక్షణను నిర్వహించగా రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి హాజరై ప్రారంభించారు. ఈ గిరి ప్రదక్షణలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, ఆలయ చైర్మన్ పల్లెర్ల రవీందర్‌గుప్తా, ధర్మకర్తలు కొత్తపల్లి శ్రీనివాస్, చందా నాగరాజు, గాలి కిష్టయ్య, నాయకం శ్రీనివాస్, ఉషశ్రీ రాజశేఖరశర్మతో పాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి నామస్మరణ చేస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షణ చేయడం జరిగింది. కాగా ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి నామస్మరణ చేయడంతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఈ కార్యక్రమంలో నాచారం, వేలూరు, అనంతగిరిపల్లి సర్పంచులు ఈసూరి సారిక యాదగిరి, కాగిత రవికుమార్, తప్పెట్ల ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా వుండగా తూప్రాన్ ఆర్యవైశ్య మిత్ర బృందం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేయగా శ్రీరాం రంగయ్య భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. అనంతరం స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా సుదర్శన హోమం నిర్వహించారు.

## సిద్దిపేట ఆటో ఎలక్ట్రిషియన్ యూనియన్ అధ్యక్షుడికి సత్కారం



ఆటో ఎలక్ట్రిషన్ యూనియన్ అధ్యక్షున్ని సన్మానిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** సిద్దిపేట ఆటో ఎలక్ట్రిషిన్ యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైన మొహమ్మద్ కలీంను రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ నాయకులు వహీద్‌ఖాన్ మంగళవారం జిల్లా కేంద్రంలో పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వహీద్‌ఖాన్ మాట్లాడుతూ యూనియన్‌కు ప్రభుత్వ పరంగా వచ్చే సంక్షేప పథకాలను అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రాభివృద్ధియే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ సర్కార్‌కు ప్రతి అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో జమాల్, ఫర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

## యువతరం యూత్ ఆధ్వర్యంలో గ్రామ బోర్డు ఏర్పాటు



పల్లెపహాడ్ గ్రామ సూచిక బోర్డును ఏర్పాటు చేసిన దృశ్యం

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 16 (ప్రభాతవార్త):** యువతరం యూత్ ఆధ్వర్యంలో ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామ పేరు బోర్డును మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువతరం యూత్ నాయకులు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి గ్రామ పేరు సూచిక బోర్డు లేకపోవడంతో గ్రామానికి కొత్తగా వచ్చే వాహనదారులు, అధికారులు, పండుగలకు వచ్చే చుట్టాలు గ్రామం ఎక్కడ ఉందో తెలియ అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. దీనిపై స్పందించి గ్రామ సూచిక బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ పేరుతో బోర్డు ఏర్పాటు చేయడం పట్ల గ్రామ ప్రజలు యువతరం యూత్ నాయకులను అభినందించారు. కార్యక్రమంలో యువతరం యూత్ అధ్యక్షుడు నరేష్, ఉపాధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి నర్సింలు, సలహాదారులు బాబు, జాయింట్ సెక్రటరీ స్వామి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శేఖర్, శ్రీకాంత్, సభ్యులు బాబు, అనిల్, యాదయ్య పాల్గొన్నారు.

## ఎన్నికల లెక్క తెలియదు పక్క...

**పాపన్నపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** మండలంలో 40 గ్రామ పంచాయతీలు ఉండగా 6 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా 36 గ్రామ పంచాయతీలకు ఈ నెల 11న ఎన్నికలు నిర్వహించారు. అయితే ఎన్నికల కమిషన్ అబ్జర్వర్ భారతి లక్పతినాయక్ నామినేషన్ దాఖలు ప్రక్రియ ప్రారంభం నుండి ఎన్నికలు జరిగే రోజు వరకు పలు మార్లు బూత్ ల పర్యవేక్షణ చేసి పలు సూచనలు చేసినప్పటికీ సదరు ఎన్నికల నిర్వాహక అధికారులు పట్టింపు లేదన్నట్లు ఎన్నికల అబ్జర్వర్ మాటలను పెడచెవిన పెట్టినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికలు జరిగి ఆరు రోజులు కావస్తున్న 36 గ్రామ పంచాయతీ లలో జరిగిన ఓట్ల లెక్కింపు సరళి నమోదు లేకపోవడం విడ్డూరంగా ఉంది. ప్రతి గ్రామంలో జరిగిన ఓట్ల లెక్కింపు సరళి ప్రక్రియ పూర్తి అయిన వెంటనే ఆయా పోలింగ్ అధికారులు తమ పోలింగ్ స్టేషన్ లో ఎన్ని ఓట్లు ఉన్నాయో పోలింగ్ ఎంత మేర జరిగింది లెక్కింపు సరళి లో ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయి. నోటాకు ఎన్ని వచ్చాయి. చెల్లని ఓట్లు ఎన్ని అన్న లెక్క మొత్తం. ఆయా పోలింగ్ స్టేషన్ అధికారులు తమపై అధికారులకు సమాచారంఅందించి క్యూమిలేట్ రికార్డును తయారు చేసి ఎన్నికను ముగిస్తారు. అయితే ప్రతి ఎన్నిక పోలింగ్ అధికారులు తమ తమ పోలింగ్ స్టేషన్ లో జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు సరళి పూర్తి చేసి తమ క్యూమిలేట్ రికార్డు లను ఉన్నత అధికారులకు చేరవేసి. పోలింగ్ బాక్స్‌లను అప్పగించి వెళ్ళారు. అయితే ప్రతి పోలింగ్ స్టేషన్ నుండి అందించిన క్యూమిలేట్ రికార్డు నమోదును చేయాల్సిన ఉన్నత అధికారులు పట్టింపు లేకుండా వ్యవహరించడం మూలంగా మండలం లో 36 గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు ఎంపీడీఓ కార్యాలయం లో అందుబాటులో లేక పోవడం ఆయన పనితనానికి నిదర్శనం. ఈ విషయమై స్థానిక ఎంపీడీఓ విష్ణువర్ధన్‌ను అడగగా 36 గ్రామ పంచాయతీలలో జరిగిన ఓట్ల లెక్కింపు సరళి రికార్డు తమ వద్ద ఇంకా లేదని, లెక్కింపు లెక్క తెలియదు అని వారు సమాధానం చెప్పడం జరిగింది.

## కేశంపేట నాయీ బ్రాహ్మణ సంఘం ఏకగ్రీవం

**కేశంపేట, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయి బ్రాహ్మణ కేశంపేట గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మంగలి రాఘవేందర్, ఉపాధ్యక్షులుగా మంగలి మల్లేష్, ప్రధాన కార్యదర్శులుగా మంగలి పాండు, మంగలి సురేందర్, కోశాధికారులుగా మంగలి మహేష్, మంగలి నవీన్, సమాచార కార్యదర్శులుగా మంగలి శివ, మంగలి శ్రీకాంత్, సలహాదారులుగా మంగలి లింగం, మంగలి శంకర్, మంగలి రాములు, మంగలి బాలరాజు, మంగలి యాదయ్య, మంగలి నరసింహ, మంగలి వెంకటయ్య, మంగలి రామచంద్రయ్య, మంగలి యాదయ్య, మంగలి రామస్వామి, మంగళముత్యాలు, మంగలి వెంకటస్వామి, లు గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కేశంపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు రాఘవేంద్ర మాట్లాడుతూ కేశంపేట గ్రామానికి నాయి బ్రాహ్మణ సంఘానికి అధ్యక్షుడిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అందరికీ ప్రత్యేక కృతకృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో గ్రామ కమిటీ అధ్యక్ష పదవి నాకు కట్టబెట్టిన అందరికీ ఎటువంటి సమస్య వచ్చిన పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయి బ్రాహ్మస్తులు పాల్గొన్నారు



ఎన్నికల సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు తరలివెళుతున్న సిబ్బంది

## పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

### -పోలింగ్ కేంద్రాలకు సామాగ్రితో తరలి వెళ్లిన సిబ్బంది

**మనూర్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఈ నెల 17న మండల పరిధిలోని ఆయా పంచాయతీలకు జరగనున్న ఎన్నికలను పురస్కరించుకుని ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలలో సర్వం సిద్ధం చేసినట్లు ఎంపిడిఓ చంద్రశేఖర్ తెలిపారు. మండలంలో 5 రూట్లుగా విభజించి 5 మంది జోనల్ అధికారులను 217 మంది పిఓలను, 217 మంది ఓపిఓలను నియమించడం జరిగిందన్నారు. 22 గ్రామ పంచాయతీలకు 61 మంది సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని, 375 మంది వార్డు అభ్యర్థులు పోటీకి సై అంటున్నారన్నారు. 22 గ్రామపంచాయతీలలో 25038 మంది ఓటర్లు (పురుషులు 12675 మంది, మహిళలు 12363 మంది) ఉన్నారని, వంద శాతం ఓటింగ్ అయ్యేలా ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ చంద్రశేఖర్ సూచించారు.

## పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది



పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రితో తరలివెళుతున్న సిబ్బంది

**న్యాల్‌కల్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** ఈ నెల 17న జరుగనున్న 3వ విడత పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని మండలంలోని 35 పంచాయతీలకు జరగనున్న ఎన్నికలకు న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల సమాగ్రి పంపిణి కేంద్రం నుంచి మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది ఎన్నికల సామాగ్రితో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో మంగళవారం తరలివెళ్లారు. ఆర్డిఓ దేవుజ ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సమాగ్రి అందించి ఎన్నికల సందర్భంగా పాటించాల్సిన పద్దతులను వివరిస్తూ ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభులు, ఎంపిడిఓ షాగుప్త ఇఫ్సాత్, ఎంఈఓ మారుతి రాథోడ్, మాస్టర్ ట్రైనర్లు వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్, సంగమేశ్వర్, సిఐ జక్కుల హనుమంతు, ఎస్ఐ దోమ సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

## 40 వేల ఓటర్లకు ఒక డివిజన్ ఏర్పాటు చేయాలి



జిహెచ్ఎంసి కమిషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**రామచంద్రాపురం, డిసెంబరు 16,ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి పరిధిలోని 1.40 కోట్ల ఓటర్లకు అనుగుణంగా 300 వార్డులు కేటాయించాలని, ఒక్కో వార్డుకు 40 వేల మంది ఓటర్లు ఉండేలా డివిజన్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్‌ను కలసి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జారీచేసిన వార్డుల ప్రిలిమినరి నోటిఫికేషన్ పై అనుమానాలు, అభ్యంతరాలు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని వెంటనే పరిశీలించాలని డిమాండ్ చేశారు. వార్డుల పునర్విభజన ఏ ప్రతిపాదికన చేశారో, ఎవరి అభిప్రాయాలను తీసుకుని ముసాయిదా విడుదల చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. రాజ్యాంగ బద్దంగా డివిజన్ల పునర్విభజన చేయాలన్నారు. కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బస్తీసంఘాలతో సంప్రదించకుండా డివిజన్ల పెంపు, పేర్లమార్పుచేయడం సరికాదన్నారు. ప్రస్తుతం ఉన్న 150 డివిజన్‌లకు అధికారులు లేరని, సగం కంటే ఎక్కువ పోస్టులు ఖాళీగా ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. ప్రజల అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని పరిష్కరించాలని ఎమ్మెల్సీ అంజిరెడ్డి సూచించారు.

## అంతర్ పాలిటెక్నిక్ క్రీడా పోటీలు ప్రారంభం



కందిలో ప్రారంభమైన అంతర్ పాలిటెక్నిక్ క్రీడా పోటీలు

**కంది, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం అంతర్ పాలిటెక్నిక్ క్రీడలు, ఆటలు, సాంస్కృతిక, సాహిత్య పోటీలు-2025 ఘనంగా ప్రారంభం అయ్యాయి. డిసెంబర్18వ తేదీ వరకు క్రీడాపోటీలు కొనసాగుతాయి. విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్, దీప ప్రజ్వలన, విశ్వవిద్యాలయ పతాకావిష్కరణ, గీతం ఆలాపన చేసి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీన్ ఆఫ్ స్టూడెంట్ ఆఫైర్స్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమానికి అతిథులుగా డీన్ ఆఫ్ అగ్రికల్చర్, డైరెక్టర్ డాక్టర్ కె ఝాన్సీ రాణి, డీన్ ఆఫ్ అగ్రికల్చరల్, టెక్నాలజీ డాక్టర్ కెవి రమణారావులు హాజరై క్రీడాకారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ స్వామి, అసిస్టెంట్ ప్రొఫోసర్ డాక్టర్ ఎల్ రాజా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుల్తాన్‌బాద్ పాఠశాలను పరిశీలించిన డిఈఓ

**సిర్గాపూర్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సుల్తానాబాద్‌లోని యుపిఎస్ పాఠశాలను మంగళవారం డిఇవో వెంకటేశ్వర్లు పరిశీలించారు. పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపిలను పాఠశాలలో అమలవుతున్న తీరుపై ఆరా తీశారు. విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు.



విద్యార్థుల ప్రగతని పరిశీలిస్తున్న డిఈఓ వెంకటేశ్వర్లు

# కాంగ్రెస్‌కు దీటుగా బిఆర్ఎస్ సర్పంచులు పనిచేయాలి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**గుమ్మడిదల, డిసెంబరు 16, ప్రభాతవార్త**

గ్రామస్థాయిలో బిఆర్ఎస్ పార్టీ పటిష్టంగా కొనసాగుతోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు పేర్కొన్నారు. మంగళవారం గుమ్మడిదల మండల పరిధిలోని నాలుగు గ్రామాల్లో విజయం సాధించిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు నియోజక వర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు కోలన్ బాల్‌రెడ్డి, కుమార్‌గౌడ్, మండల అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హరీష్‌రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతంగా ముందుకు సాగుతోందన్నారు. గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసిన నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్‌లు, మంజుల సత్తయ్య, లావణ్య గోవర్ధన్ రెడ్డి, కొమ్ము శ్రీను, దుర్గానర్సింగరావు, పార్టీ నాయకులు విజయ భాస్కర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, హుస్సేన్, రామప్ప, పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి యాదవ్, దయానంద్, శ్రీనివాస్, శంకర్, పోచయ్య, మహేశ్వరి ఉమారెడ్డి, విట్టల్‌రెడ్డి, గోపాల్, యాదిరెడ్డి, మహేష్, ఆంజనేయులు, మంద భాస్కర్‌రెడ్డి, ముద్రిక చారి, కరుణాకర్‌రెడ్డి, సాయిరెడ్డి, వెంకటేశం, విశాల్ గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



హరీష్‌రావు నివాసంలో ఆయనకు కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం



భూదాతను సన్మానిస్తున్న అల్లాదుర్గం వాసులు

## శ్రీసరస్వతి విద్యాపీఠం నిర్మాణానికి భూదానం

**అల్లాదుర్గం, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఐబి చౌరస్తాలో శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాల నిర్మాణానికి బాలజీ తాండ్లే 10 గుంటల భూమిని విరాళంగా అందచేశారు. పురోహితులు ప్రవీణ్‌శర్మ వేద మంత్రాలు వల్లిస్తుండగా దాత అందచేసిన స్థలంలో భవన నిర్మాణానికి అంకురార్పణ చేశారు. పాఠశాల నిర్మాణానికి కార్యచరణ, ప్రణాళిక, తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో విద్యాపీఠం సంగటన కార్యదర్శి పథకా మూరరి శ్రీనివాసరావు, సంగారెడ్డి విభాగ్ ప్రముఖ్ జై మహేందర్‌రెడ్డి, నాయకులు మద్దూరి సురేష్‌గౌడ్, బేతయ్య, కాల రాములు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి భోజన ప్రయాణ ఏర్పాట్లు చూడాలి

### టిఎస్‌యుటిఎఫ్



అధికారులకు మెమోరండం ఇస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

**నారాయణఖేడ్, డిసెంబరు 16 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడో విడతలో పాల్గొంటున్న ఎన్నికల సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్స్‌లో భోజనాలు, తిరుగు ప్రయాణ ఏర్పాట్లుచేయాలని టిఎస్‌యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా కమిటీ పక్షాన ఎన్నికల అధికారులకు మెమోరాండం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞాన మంజరి మాట్లాడుతూ నుంచి ఎన్నికల విధులకు హాజరైన సిబ్బందికి నారాయణఖేడ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో సరిపడా భోజనాలు ఏర్పాటు చేయనందున ఎన్నికల సిబ్బంది తీవ్ర అవస్థలకు గురయ్యారు. రేపు రిసీవింగ్ సెంటర్ వద్ద నైనా ఇబ్బందులు లేకుండా తగినంత భోజనం ఏర్పాట్లు చేయాలని, అదేవిధంగా సుదూర ప్రాంతాలైన హత్నూర, పటాన్‌చెరు, గుమ్మడిదల,జిన్నారం, మగదంపల్లి, కోహిర్ తదితర ప్రాంతాల నుండి హాజరైన ఎన్నికల సిబ్బందికి తిరుగు ప్రయాణంలో బస్సులు ఏర్పాటు చేయాలని మరియు రిజర్వు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే అశోక్ ,జిల్లా కోశాధికారి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి నరేష్, నాయకులు మాణిక్యం, విజయ్ కుమార్, స్వప్న, రాజు, సాయిలు, పాలాభిషేకం తదితరులు పాల్గొన్నారు.

## అనాథ బాలికలకు చెక్కులు పంపిణీ

**సంగారెడ్డి మున్సిపాలిటీ డిసెంబరు 16, ప్రభాతవార్త :** మెద్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విజయచిత్ర ఫౌండేషన్, బ్రదర్ అఫ్ గార్బల్ ప్రొవిజన్ వారి సహకారంతో ఆడపిల్లల విద్య కొనసాగించుటకు నాలుగు సంవత్సరాలుగా తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగామారిన 20 మంది ఆడపిల్లల విద్యను కొనసాగించటానికి నాలుగు లక్షల రూపాయలను ఆర్థిక సహకారం అందించారు. సంగారెడ్డి లోని స్థానిక మెద్వాన్ కార్యాలయం లో మంగళవారం పిల్లల సంరక్షకులతో సమావేశం నిర్వహించారు. 20 మంది అమ్మాయిలకు మెద్వాన్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు.

## వాలీబాల్ పోటీలో సిర్గాపూర్ జడ్పీహెచ్‌కు 2వ స్థానం

**సిర్గాపూర్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ డివిజన్ స్థాయి స్పోర్ట్ మీట్స్ వాలీబాల్ పోటీల్లో సిర్గాపూర్‌లోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రెండవ స్థానం దక్కించుకున్నారు.క్రీడల్లో రాణించేందుకు కృషి చేసిన పిడి సంతోష్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగారం శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





క్రీడాపోటీల్లో రెండవ స్థానంలో నిలిచిన జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు



జలమండలి ఈఎండి అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న సింధుఆదర్శ్‌రెడ్డి

## డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

### జలమండలి ఈఎండికి కార్పొరేటర్ సింధు వినతి

**రామచంద్రాపురం, డిసెంబరు 16 ప్రభాతవార్త :** భారతీనగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఐజి కాలనీ, విద్యుత్‌నగర్ కాలనీ సొసైటీ సభ్యులతో కలిసి కార్పొ రేటర్ వెన్నవరం సింధూఆదర్శ్‌రెడ్డి జలమండలి ఈఎండి అశోక్‌రెడ్డికి మంగళవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధు మాట్లాడుతూ హెచ్ఐజి కాలనీలో కొనసాగుతున్న బల్క్ క్యాన్ కనెక్షన్‌ను హెచ్ఎం డబ్లుఎస్ఎస్‌బి శాఖ ఆధ్వర్యంలో వ్యక్తిగత క్యాన్ నంబర్లుగా మార్పు చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్‌నగర్ కాలనీలో ఒకే బల్క్ కనెక్షన్ నుంచి వ్యక్తిగత కనెక్షన్‌లకు మారినప్పటికి జీహెచ్ఎంసి, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఇళ్ల మధ్య బిల్లింగ్‌కు సంబంధించిన సమస్యలను, మాఫీ అమల్లో ఉన్న అనసమానతలను వివరించామన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీకి ఇప్పటికే బల్క్‌కనెక్షన్‌కు సబంధించి సుమారు 3 కోట్ల వరకు చెల్లించిన విషయాన్ని ఈఎండి దృష్టికి తీసుకుపోయామన్నారు. ఎంఐసి సొసైటీకి సంబం ధించిన బల్క్ వాటర్ బిల్ విషయంలో ఇప్పటికే ఓటిఎస్ స్కీమ్ కింద సొసైటీ చెల్లింపులు పూర్తి చేసి నందున మిగిలిన, పునలెక్కించిన బిల్ మొత్తాన్ని పూర్తిగా మాఫీ చేయాలని కోరామన్నారు. సమస్య లను సానుకూలంగా విన్న ఈఎడి సమస్యల పరి ష్కారానికి సానుకూలంగా స్పందించినట్లు కార్పొ రేటర్ వివరించారు. సమావేశంలో హెచ్ఐజి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి చెన్నారెడ్డి, డైరెక్టర్ బిఎన్ రెడ్డి, విద్యుత్ నగర్ కాలనీ అధ్యక్షులు అజీమ్, బిఆర్ఎస్ నాయకులు దేవేందర్‌చారి, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు రుణపడి ఉంటా : సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 16(ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం సింగాటం గ్రామ సర్పంచ్‌గా తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలా తీర్చిదిద్దుతానని, సిఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందేలా చూస్తానని తెలిపారు. పార్టీలతో సంబంధం లేకుండా అందరిని కలుపుకొని అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**జగదేవ్‌పూర్, డిసెంబరు 16 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అలిరాజ పేట గ్రామానికి చెందిన పసుల జోజి అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న గ్రామ నూతన సర్పంచ్ రాచమల్ల ఎల్లేశ్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు తనవంతు సహాయాన్ని అందించి కుటుంబానికి అండగా నిలుస్తానని అన్నారు. కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులతో పాటు బిఆర్ఎస్ నాయకులు రవీందర్‌రెడ్డి, సైమాన్‌రెడ్డి, పసుల ఆంథోని, పండుగ కృష్ణ, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బాపురెడ్డి, ఉపసర్పంచ్ గోవింద్ పోలు, వెంకటయ్య, శ్రీను, జోజప్ప, మహేష్, మల్లేష్, తిరుపతి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్‌ను కలిసిన సర్పంచ్

**పుల్‌కల్, డిసెంబరు 16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలుపొందిన పడమటి రమేష్, వార్డు సభ్యులు ట్రేడ్ యూనియన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. మండల కేంద్రమైన చౌటకూరులోని ఓ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిక్షపతి 484 ఓట్ల మెజార్టీలో సర్పంచ్‌గా విజయం సాధించిన పడమటి రమేష్‌ను, వార్డు సభ్యులను బిక్షపతి శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆశయానికి అనుగుణంగా పాలన సాగించాలని సర్పంచ్, వార్డు సభ్యులకు బిక్షపతి సూచించారు.

**చౌటకూరులో...**

చౌటకూరరు సర్పంచ్‌గా విజయం సాధించిన పార్కల రాంరెడ్డిని యువజన సంఘాల నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రమైన వికారాబాద్ నుంచి స్నేహితులు వచ్చి పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మంగలి చెన్నయ్య, పాండు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ముదిమాణిక్యం సర్పంచ్ రమేష్‌ను సన్మానిస్తున్న బిక్షపతి

# వలస ఓటర్ల పై స్పెషల్ నజర్...

### కాపాడుతారో... కాటేస్తారో... షూటర్స్ గా మారనున్న ఓటర్స్

**నారాయణఖేడ్, డిసెంబరు 16 ప్రభాతవార్త**

అన్నయ్య నమస్తే... వదినగారు బాగున్నారా.. పిల్లలు ఎట్లున్నారు.. సర్పంచ్‌గా పోటీ చేస్తున్న అభ్యర్థుల తీయని పలుకులు.. నేడు పోలింగ్ జరగనున్న నేపథ్యంలో అన్నయ్య... వదిన.. నాకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఏం పర్లేదు పై ఖర్చులు కూడా చూసుకుంటా..ఫోన్ పే ఉందా,గూగుల్ పే ఉందా రవాణా చార్జీలు పంపుతా లేదా మన ఊళ్లో ఊరోళ్ళు మీ కాలనిలో ఎవరైనా ఉంటే వాహనం మాట్లాడుకొని అందరు రండి.. కిరాయి నేనిస్తా దేవుని మీఫా మీద ఒట్టే ..నువ్వు తప్పకుండా రావాలి నాకు ఓటేయాలి..సరేనా అన్నా..రంది పడకు అక్కడకు వచ్చి వచ్చిన తర్వాత అన్ని ఏర్పాట్లు నేను చూసుకుంటా.. ఇలా పల్లెల్లో ఎలక్షన్ ఉంటే, అభ్యర్థులు వలసకు వెళ్లిన కూలీల వద్ద పట్నంలో అనేక రకాల పాట్లు పడుతూ,ఓటు కోసం ప్రాధేయపడుతూ వలస కూలీలకు వల ఏస్తున్నారు. ఉపాధి కోసం పల్లెవదిలి పట్నం వెళ్లివలస కుటుంబాల లిస్ట్ తయారుచేసుకొని ప్రత్యేక బృందాలతో ముందుగానే వెళ్లి క్రియేట్ చేసి వారితో నిత్యం అభ్యర్థికి సంబంధించిన వ్యక్తులు రోజు మాట్లాడుతున్నారు. ముందుగానే డబ్బులు డబ్బులు ఆన్లైన్లో పేమెంట్ చేస్తున్నారు. ఒక్కో ఓటుకు రాకపోకలు ఖర్చుతోపాటు అదనంగా ఓటు కు గ్రామపంచాయతీకిబట్టి 1000 నుంచి ..2000 కూడా ఇస్తున్నట్లు సమాచారం. గుర్తుంచుకోవడం కోసం సైతం పల్లె ప్రచారం జోరుగా సాగుతుంది. కొంతమంది సర్పంచ్ అభ్యర్థులు గుర్తులు గుర్తుంచుకోవడానికి జనంలో తీసుకెళ్లేందుకు ఓటర్లకు వారి కేటాయించిన ఉంగరం, కత్తెర, కప్పు, బ్యాటు,జగ్గులు, ఓటర్లకు పంపిణీ చేసి పడరాని పాట్లు పడుతున్నారు. ఏది ఏమైనాపప్పటికీ అభ్యర్థులు గెలుపు కోసం ఏ అవకాశం వాళ్ళు వాదులు కోవటం లేదు. కుల సంఘాల దగ్గరవచ్చేసరికి ఇబ్బంది పడుతున్నారు. కుల సంఘాల సభ్యులు డబ్బులు పెద్ద మొత్తంలో అడగడంతో ఇవ్వని స్థితిలో కొందరు,డబ్బులున్న వారు కాసులిచి ఓటర్లను కొంటున్నారు.ఇక మిగిలింది అభ్యర్థుల వేచి చూడాల్సిందే.. అయితే అభ్యర్థుల గెలుపు కోసం ఓటర్లు షూటర్ గా మారనున్నారు. తమ తమ అభ్యర్థులను కాపాడుతారో...కాటేస్తారో.. వేచి చూడాల్సిందే.



నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డ్ మెంబర్లను సన్మానిస్తున్న దృశ్యం

## నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌కు ఘన సన్మానం

**గుమ్మడిదల డిసెంబరు 16 ప్రభాతవార్త :** కానుకుంటా గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన ఇప్ప పెంటారెడ్డి, ఉపసర్పంచ్‌గా మహమ్మద్ పాషాలకు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, సంఘం సభ్యులు పాల్గొని పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో సర్పంచ్, ఉపసర్పంచ్‌లు ముందుండాలని ఆకాంక్షి ంచారు. నూతన సర్పంచ్ ఇప్ప పెంటారెడ్డి, ఉపసర్పంచ్ మహమ్మద్ పాషా మాట్లా డుతూ తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామ సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సన్మాన కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్ద పాల్గొని విజయవంతం చేశారు.

## పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ జోరుగా ప్రచారం

**కల్హేర్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** పంచాయితీ ఎన్నికలను పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్ మద్దతుగా ఎన్నికల బరిలో ఉన్నసర్పంచ్, వార్డుసభ్యులు తమదైన శైలిలో గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి తమకు మద్దతు పలకాలని, గ్రామాభివృద్ధి తనతోనే సాధ్యమని, అందుకు ఓట్లతో మద్దతు పలకాలని అభ్యర్థులు వినతి చేస్తున్నారు. మండల పరిధిలోని సంజీవనరావు పేటలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి బిఆర్ఎస్ మద్దతుదారు జ్యోతి భూపాల్ కత్తెర గుర్తుకు ఓటువేసి బలపర్చాలని సూచించారు. మొదల కుంట తండాలె కేతావత్ సాలిబాయి ఉంగరం గుర్తుకు, కృష్ణాపూరర్‌లో మల్లోడి కిష్టవ్వ హన్మండ్లు ఫుడ్‌బాల్ గుర్తుకు, కల్హేర్ గ్రామంలో కుమ్మరి సాయి ఉంగరం గుర్తుకు, రాపర్తి గ్రామంలో శ్రవణ్ కుమార్ లేడీస్ పర్స్ గుర్తుకు, మిర్జాన్‌పేటలో శివరాంపల్లి లచ్చమ్మ కత్తెర గుర్తుకు, రాంరెడ్డి పేటలో జ్యోతి ఈశ్వర్ ఉంగరం గుర్తులకు ఓటువేసి సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని ఆయా గ్రామాల ప్రజలకు మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వినతి చేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీటిసి సభ్యులు నరసింహారెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రామ్‌సింగ్, మాజీ అధ్యక్షులు సాయిరెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు దుర్గారెడ్డి, హనుమత్‌రెడ్డి, పోచయ్య, మాజీ సర్పంచ్‌లు పండరి, బాలయ్య, యాకూబ్, సాయిబాబా, కృష్ణమూర్తి, సాయిలు, నాందేవ్, జనార్ధన్‌రెడ్డి, అశోక్, సంగన్న, మొగులన్న, బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## 3వ విడత పోలింగ్‌కు భారీ బందోబస్తు : సిఐ

**సిర్గాపూర్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** ఈ నెల 17న మండలంలోని ఆయా పంచాయతీలకు జరుగనున్న 3వ విడత ఎన్నికలను పురస్కరించుకుని పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు సిఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. బందోబస్తుకు వచ్చిన పోలీసు సిబ్బందికి సిఐ పలు సూచనలు చేశారు. పోటర్లు భయం లేకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోనుకేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ మహేష్ కుమార్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి కొత్త సర్పంచ్ ఆర్థిక సహాయం

**చౌటకూరు, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గంగోజిపేటలో మృతి చెందిన కుమ్మరి బిక్షపతి అంత్యక్రియలకు నూతనంగా సర్పంచ్‌గా ఎన్నికైన కుమ్మరి నవనీత అశోక్ మంళవారం ఆర్థిక సహాయం అందచేశారు. గ్రామంలో ఎవరు తిరిగిరాని లోకాలకు చేరిపోయినా వారి అంత్య్రకీయలకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేస్తానని ఎన్నికల సందర్భంగా చేసిన హామిలో భాగంగా మొదటి మారు తన హామిని అమలు చేశారు. సర్పంచ్ వెంట మాజీ సర్పంచ్ గౌండ్ల బాలాగౌడ్, ఉప సర్పంచ్ తస్లీమా బేగం, వార్డు సభ్యులు పద్మ, రాజాగౌడ్, లక్ష్మీ, ప్రసాద్, నందిని, యాదగిరి, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**చౌటకూరులో...**

మండల కేంద్రమైన చౌటకూరులో మృతి చెందిన ఆశగల్ల మల్లయ్య కుటుంబానికి కొత్తగా ఎన్నికైన సర్పంచ్ పార్కల రాంరెడ్డి ఆర్థిక సహాయం అందచేశారు. మృతుడు మల్లయ్య కుటుంబానికి రాంరెడ్డి పరామర్శించి అంత్యక్రియలకు రూ.10వేల ఆర్థిక సహాయం అందచేశారు. సర్పంచ్ వెంట నాయకులు మల్లికార్జున్‌గౌడ్, అయూబ్, దమ్మి కృష్ణ, ఆశగల్ల పెంటయ్య, గోరేమియా, రియాజొద్దిన్, రాధాగౌడ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ చీటీలను పంపిణి చేసిన బిఎల్‌ఓలు

**సిర్గాపూర్, డిసెంబరు 16,ప్రభాతవార్త:**

మండలంలోని 21 పంచాయతీ లకు ఈ నెల 17న జరగనున్న ఎన్నికలను పురస్కరించుకుని బూత్ లెవల్ అధికారులు(బిఎల్ఓలు) ఓటర్లకు పోలింగ్ చీటీలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. మండలంలో 24990 మంది ఓటర్లు(పురుషులు 12595 మంది, మహిళలు 12934 మంది) ఉండగా 180 వార్డులకు ఎన్నికలు బుధవారం జరగనున్నాయి.

## గణనాథుడికి మొక్కులు చెల్లించుకున్న సర్పంచ్ కృష్ణగౌడ్

**కంది, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నాపూర్ పంచాయతీకి సర్పంచ్‌గా ఎన్నికైన వడ్డేపల్లి కృష్ణగౌడ్ మంగళవారం పార్వతీ తనయుడు వినాయకుడికి మొక్కులు చెల్లించుకున్నారు. మంగళవారం చిన్నాపూర్ నుంచి పాదయాత్రగా గణేష్‌గడ్డలోని ఏకదంతుడి ఆలయానికి చేరుకుని అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా సర్పంచ్ కృష్ణగౌడ్ పూజా కార్యక్రమాలు నిర్వ హించి మొక్కులు చెల్లించుకున్నారు.

## పోలింగ్ కేంద్రాలకు బయలెక్కిన ఎన్నికల సిబ్బంది





పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రితో తరలివెళుతున్న సిబ్బంది

**సిర్గాపూర్, డిసెంబరు 16, ప్రభాతవార్త:**

3వ విడత పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని ఆయా పంచాయతీలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది తమకు అప్పగించిన ఎన్నికల సామాగ్రితో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో తరలివెళ్లారు. మండలంలోని జమ్లాతాండ, సిర్గాపూర్, సంగం, చీమల్‌పాడ్, వాసర్, వాంగ్దాల్, రూప్లతాండ, ఉజలంపాడ్ రూట్లలో ప్రత్యేక వాహనాల్లో సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు.

## పొట్పల్లిలో వాగుపై వంతెన నిర్మాణం

**సిర్గాపూర్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పొల్పల్లి గ్రామ శివారులోని వాగుపై భారీ వంతెన నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. వర్షాకాలంలో వాగు దాటి వెళ్లేందుకు ప్రజలు పడుతున్న పాట్లను గమనించిన అధికారులు, పాలకులు రూ.2.30 కోట్ల నాబార్డు నిధులతో హైవీ బ్రిడ్జ్ ను నిర్మిస్తున్నారు. నిర్మాణంలో భాగంగా పునాదుల్లో 6 పిల్లర్లు నిర్మించి పనులకు శ్రీకారం చుట్టారు.వంతెన నిర్మాణం పూర్తయితే రానున్న



పొట్పల్లిలో వాగుపై వంతెనను నిర్మిస్తున్న దృశ్యం